మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | సోమవారం | 25-08-2025 | సంపుటి : 14 | సంచిక :80 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Monday | 25-08-2025 | Volume :14 | Issue:80 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066


## తెలంగాణలో మరో భారీ అగ్నిప్రమాదం..



హైదరాబాద్, ఆగస్టు24 మైలార్‌దేవ్‌పల్లిపోలీస్ స్టేషన్ పరిధిలోని కాటేదాన్‌లో గల ప్లైవుడ్ గోడౌన్‌లో ఇవాళ(ఆదివారం) భారీ అగ్నిప్రమాదం జరిగింది. ప్లైవుడ్ గోడౌన్‌లో ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదం జరగడంతో స్థానికంగా తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. స్థానికులు వెంటనే అగ్నిమాపక అధికారులకు, పోలీసులకు సమాచారం అందజేశారు. ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ఘటన జరిగి ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని, అయితే గోడౌన్‌లో ఉన్న లక్షల విలువైన సామాగ్రి కాలి బూడిదైనట్లు తెలుస్తోంది. మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మహేష్‌కుమార్‌గౌడ్ సంచలన వ్యాఖ్యలు

కరీంనగర్, ఆగస్టు24: టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు దొంగ ఓట్లతోనే గెలిచారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇవాళ(ఆదివారం)గాంధీభవన్‌లో మహేష్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. దొంగ ఓట్లతోనే తెలంగాణలో బీజేపీ ఎంపీలు గెలిచారని అనుమానం వ్యక్తం చేశారు మహేష్‌కుమార్‌గౌడ్. కేంద్రమంత్రి బండి సంజయ్ బీసీ కాదని.. దేశ్‌ముఖ్ అని మహేష్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. బీసీల గురించి బండి సంజయ్ ఎప్పుడైనా మాట్లాడారా? అని ప్రశ్నించారు. బీజేపీ నేతలు దేవుడి పేరుతో ఓట్లు అడిగే బిచ్చగాళ్లు అని ఆక్షేపించారు. దేవుళ్ల



పేరుతో మేం ఎప్పుడూ ఓట్లు అడగలేదని క్లారిటీ ఇచ్చారు ఎన్నికలు రాగానే.. బీజేపీకి దేవుళ్లు గుర్తొస్తారని ఎద్దేవా చేశారు. కులం, మతం లేకపోతే బీజేపీ గెలవదని మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు.

# సినీ ప్రముఖులతో భేటీ

హైదరాబాద్, ఆగస్టు24(ఆంధ్రజ్యోతి): తెలుగు సినిమా పరిశ్రమ అంతర్జాతీయ స్థాయికి వెళ్లిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. సినిమా పరిశ్రమకు మానిటరింగ్ అవసరమని సూచించారు. పరిశ్రమకు ఏం కావాలో ఒక కొత్త పుస్తకాన్ని రానుకుందామని చెప్పుకొచ్చారు. పరిశ్రమలో వ్యవస్థలను నియంత్రిస్తామంటే తమ ప్రభుత్వం సహించదని.. అందరూ చట్ట పరిధిలో పని చేయాల్సిందేనని స్పష్టం చేశారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. ఇవాళ(ఆదివారం) జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డిని తెలుగు సినిమా నిర్మాతలు, దర్శకులు కలిశారు. వారితో పాటు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు ఉన్నారు. నిర్మాతలు అల్లు అరవింద్, డి.సురేష్ బాబు, జెమిని కిరణ్, స్రవంతి రవికిశోర్, నవీన్ ఎర్నేని, వంశీ, బాపినీడు, డీవీవీ దానయ్య, వంశీ, గోపీ, చెరుకూరి సుధాకర్, సాహు, అభిషేక్ అగర్వాల్, విశ్వ ప్రసాద్, అనిల్ సుంకర, శరత్ మరార్, ఎన్వీ ప్రసాద్, ఎస్కేన్, రాధామోహన్, దాము, దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్, బోయపాటి శ్రీనివాస్, కొరటాల శివ, సందీప్ రెడ్డి వంగా, వంశీ పైడిపల్లి, అనిల్ రావిపూడి, వెంకీ కుడుముల, తదితరులు కలిసిన వారిలో ఉన్నారు. సినిమా పరిశ్రమలో చక్కటి పని వాతావరణం ఉండాలి. సినిమా కార్మికులను కూడా పిలిచి మాట్లాడుతా. ప్రభుత్వం నుంచి సినిమా పరిశ్రమకు పూర్తి సహకారం ఉంటుంది. పరిశ్రమలోకి కొత్తగా వచ్చే వారికి నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలి. పరిశ్రమలో వివిధ అంశాల్లో నైపుణ్యాల పెంపు కోసం ఒక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. స్కిల్ యూనివర్సిటీలో సినిమా పరిశ్రమ కోసం కావాల్సిన ఏర్పాట్లు చేస్తాం. తెలంగాణలో ముఖ్యమైన పరిశ్రమ సినిమా పరిశ్రమ. పరిశ్రమలో వివాదం వద్దనే కార్మికుల సమ్మె విరమణకు చొరవ చూపించాను. పరిశ్రమలో నిర్మాతలు, కార్మికుల విభాగంలో సంస్కరణలు అవసరం. కార్మికుల విషయంలో నిర్మాతలు మానవత్వంతో వ్యవహరించాలి. నిర్మాతలు, కార్మికులు, ప్రభుత్వం కలిసి ఒక పాలసీ తీసుకువస్తే బాగుంటుంది. సినీ కార్మికులను, నిర్మాతలను కూడా మా ప్రభుత్వం కాపాడుకుంటుంది. పరిశ్రమ



విషయంలో నేను న్యూట్రల్‌గా ఉంటా. హైదరాబాద్‌లో అంతర్జాతీయ సినిమాల చిత్రీకరణ కూడా జరుగుతోంది. తెలుగు సినిమాల చిత్రీకరణ ఎక్కువగా తెలంగాణ రాష్ట్రంలోనే జరిగేలా చూడాలి. అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సినిమా పరిశ్రమను ఉంచడమే నా ధ్యేయం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మడత పెట్టి కొట్టే రోజులు త్వరలో: కేటీఆర్



హైదరాబాద్, ఆగస్టు 24: ఉప ఎన్నిక వస్తుందని పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలు భయపడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మంచి పనులు చేస్తే.. ఉప ఎన్నికలు అంటే భయం ఎందుకని పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై పోటీ చేయాలని.. ఎవరు గెలుస్తారో చూసుకుందమంటూ పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు ఆయన సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డినా?.. కేసీఆరా? అనేది ప్రజలే తేలుస్తారని స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్ మియాపూర్‌లోని ఒక ఫంక్షన్ హాల్ వేదికగా శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. దీనికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ కాంగ్రెస్ పార్టీ 20 నెలల పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేసీఆర్, కేటీఆర్‌లపై కేసులు నమోదు చేయడం తప్పా అంతకు మించి చేసిందేమి లేదని వ్యంగ్యంగా అన్నారు. సొంత ఆస్తులు, భూములు పెంచుకోవటానికే శేరిలింగంపల్లి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారని ఆరోపించారుకాంగ్రెస్ ప్రభుత్వాన్ని మడత పెట్టి కొట్టే రోజులు త్వరలోనే వస్తాయని ఆయన జోస్యం చెప్పారు. కారు గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యే పార్టీని వీడినా.. శేరిలింగంపల్లిలోని కార్యకర్తలు మాత్రం బీఆర్ఎస్ వైపే నిలబడ్డారని హర్షం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో అరాచకం చేస్తుందని మండిపడ్డారు. దుర్గం చెరువులోని సీఎం రేవంత్ సోదరుడి ఇల్లు కూల్చే దమ్ము ఉందా? అంటూ హైడ్రాకు కేటీఆర్ సవాల్ విసిరారు. గ్రేటర్ హైదరాబాద్ నగరం బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ విషయం అనేక ఎన్నికల్లో రుజువైందని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్‌ను అద్భుతంగా అభివృద్ధి చేశామన్నారు. హైదరాబాద్ నగరాన్ని తెలంగాణకు గుండెకాయంగా కేసీఆర్ చేశారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ సన్నాసి పనుల వలన హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా.. కాంగ్రెస్ నాయకుల దందాలకే పని కొస్తుందని విమర్శించారు. బిల్డర్లు, కాంట్రాక్టర్ల వద్ద ఆర్ ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారంటూ స్వయంగా ప్రధాని మోదీ ఆరోపించిన విషయాన్ని ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. రైతు బంధు, ఆసరా పెన్షన్లు సమర్థవంతంగా అమలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతోందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## ప్రధాని మోదీ కీలక ప్రటకన

శనివారం ది ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరంలో ప్రసంగిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక కీలక ప్రకటన చేశారు. ఇండియా 2025 చివరి నాటికి దేశీయంగా తయారు చేసిన మొదటి సెమీకండక్టర్ చిప్‌ను విడుదల చేయనుందని, మేడ్ ఇన్ ఇండియాలో భాగంగా 6%+% నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడంలో దేశం వేగంగా ముందుకు వెళ్తోందని ఆయన వెల్లడించారు. గత ఐదు నుండి ఆరు దశాబ్దాలుగా భారతదేశం సెమీకండక్టర్ రంగంలో అవకాశాలను కోల్పోయిందని మోడీ అన్నారు. "భారతదేశంలో సెమీకండక్టర్ తయారీ 50-60 సంవత్సరాల క్రితమే ప్రారంభమై ఉండేదని మనందరికీ తెలుసు, కానీ భారతదేశం దానిని




## రాహుల్ ఓటర్ అధికార్ యాత్రలో జోష్..

రాహుల్ యాత్రలో ప్రియాంక పాల్గొనడం ద్వారా ఓట్ల చోరీకి వ్యతిరేకంగా జరుగుతున్న యాత్రలో మహిళల మద్దతు కూడా కూడగడతారని కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు తెలిపారు. కాగా, రాహుల్ గాంధీ ఆదివారంనాడు పూర్ణియా జిల్లాలో యాత్ర సాగించారు.



పూర్ణియా: బిహార్ లో రాహుల్ గాంధీ ( 'ఓటర్ అధికార్ యాత్ర' కొనసాగుతోంది. కాంగ్రెస్ కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతూ రాహుల్ సోదరి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రాఈ యాత్రలో పాల్గోనున్నారు. సుపౌల్ సీతమర్హి లో ఈనెల 26, 27 తేదీల్లో రాహుల్‌తో ప్రియాంక కలిసి పాల్గొంటారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) కేసీ వేణుగోపాల్ తెలిపారు. బిహార్‌లో హిందువులు ముఖ్యమైన పండుగగా భావించే హర్తాలికా తీజ్ కూడా ఈనెల 26న జరుగనుంది. వివాహిత స్త్రీలు ఈ పండుగలో భర్త దీర్ఘాయుష్షు, సౌభాగ్యం కోసం రోజంతా ఉపవాస వ్రతం పాటిస్తారు. ప్రియంక గాంధీ తన పర్యటనలో భాగంగా సీతామర్హిలోని జానకిమాత ఆలయంలో పూజల్లో పాల్గొంటారు. రాహుల్ యాత్రలో ప్రియాంక పాల్గొనడం ద్వారా ఓట్ల చోరీకి వ్యతిరేకంగా జరుగుతున్న యాత్రలో మహిళల మద్దతు కూడా కూడగడతారని కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు తెలిపారు. కాగా, రాహుల్ గాంధీ ఆదివారంనాడు పూర్ణియా జిల్లాలో యాత్ర సాగించారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిల్‌పై రెండు కిలోమీటర్లు యాత్ర సాగించారు. మార్గమధ్యలో జాలాగఢ్ సమీపంలోని రోడ్డుపక్కనే ఉన్న ధాబా వద్ద రాహుల్ ఆగి టీ తాగుతూ స్థానికులతో ముచ్చటించారు. బిహార్‌లో అక్టోబర్-నవంబర్ మాసాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. ఈ క్రమంలోనే ఎన్నికల కమిషన్ బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (%ాా×=%) చేపట్టడం, సవరించిన ఓటర్ల జాబితాను ప్రకటించడంపై విపక్షాల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. లక్షలాది ఓటర్లను జాబితా నుంచి తొలగించారని, పెద్ద సంఖ్యలో నకిలీ ఓటర్లను చేర్చారని, తద్వారా బీజేపీతో కలిసి ఓట్ల చోరీకి ఈసీ పాల్పడుతోందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు ఆధారాలుంటే రాహుల్ అఫిడవిట్ సమర్పించాలని, అలా చేయకుంటే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఈసీ డిమాండ్ చేసింది. అయితే రాహుల్ తన వాదనకే కట్టుబడుతూ బిహార్‌లో 'ఓటర్ అధికార్ యాత్ర' కొనసాగిస్తున్నారు.

## అలుగు దుంకుతున్న చెరువులు



హైదరాబాద్, ఆగస్టు 24 ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలో

# అలుగు దుంకుతున్న చెరువులు

చెరువులు నిండు కుండల్లా మారాయి. రాష్ట్ర వ్యాప్తంగా 34,740 చెరువులకు 12,701 చెరువులు అలుగులు పారుతున్నాయి. 10,240 చెరువు లు 75 శాతానికి పైగా నిండగా.. 5,681 చెరువులు 50-75 శాతం.. 3,302 చెరువులు 25-50్న నిండాయి. ఆదిలాబాద్‌లో 977 చెరువులకు 556 చెరువులు అలుగు దుంకుతున్నాయి. 399 చెరువులు 75 శాతానికి పైగా నిండా యి. ములుగులో 2,142 చెరువులకు 1,529 చెరువులు పూర్తిగా నిండాయి. 473 చెరువుల్లో 75 శాతానికి పైగా నీరుంది. నల్లగొండలో 1,628 చెరువులకు 613 చెరువుల్లో 25్న లోపు నీరు ఉంది. 25-50్న లోపు నిల్వ కల చెరువులు 234, 50-75్న లోపు 281 చెరువులు, 75-100్న లోపు 317 చెరువుల్లో నీటి నిల్వలున్నాయి. 183 చెరువులు అలుగు పారుతున్నాయి. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సూర్యాపేట పరిధిలో 1,225 చెరువులకు 8 మాత్రమే 25్న లోపు నిల్వలు కలిగి ఉన్నాయి. 16 చెరువుల్లో 25-50 శాతం మధ్య, 110 చెరువుల్లో 50-75 శాతం లోపు, 449 చెరువుల్లో 75-100 శాతం లోపు నీరు ఉంది. 642 చెరువులు అలుగులు పారుతున్నాయి.

# ప్రధాని మోదీ కీలక ప్రటకన

కోల్పోయింది. నేడు మనం ఈ పరిస్థితిని మార్చాం. భారతదేశంలో సెమీకండక్టర్ సంబంధిత కర్మాగారాలు రావడం ప్రారంభించాయి. ఈ సంవత్సరం చివరి నాటికి మొదటి మేడ్-ఇన్-ఇండియా చిప్ మార్కెట్లోకి వస్తుంది" అని ప్రధాని పేర్కొన్నారు. దేశ సాంకేతిక రంగ వేగాన్ని ప్రస్తావిస్తూ.. మేడ్ ఇన్ ఇండియా 6%+%పై మేం వేగంగా పని చేస్తున్నాం అని ప్రధాని వెల్లడించారు.

100 దేశాలకు ఎలక్ట్రిక్ వాహనాలు

ఇండియా 100 దేశాలకు ఎలక్ట్రిక్ వాహనాలను (%జుఎ%లు) ఎగుమతి చేయాలనే ప్రణాళికలను ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రకటించారు. "భారతదేశం ఇప్పుడు ప్రపంచంలోని 100 దేశాలకు ఎలక్ట్రిక్ వాహనాలను ఎగుమతి చేయబోతోంది. దీనికి సంబంధించిన చాలా పెద్ద కార్యక్రమం కూడా ఆగస్టు 26న ప్రారంభం కానుంది." అని ఆయన పేర్కొన్నారు. "సంస్కరణ, పనితీరు, పరివర్తన అనే మంత్రాన్ని అనుసరించే భారతదేశం నేడు ప్రపంచాన్ని నెమ్మదిగా వృద్ధి రేటు నుండి బయటపడేయగల స్థితిలో ఉంది" అని మోదీ అన్నారు.

భారతదేశం త్వరలో ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని, ప్రపంచ వృద్ధికి 20 శాతం దోహదపడుతుందని ఆయన అంచనా వేశారు. షిప్పింగ్, పోర్టులు, క్రీడలకు సంబంధించిన పురాతన చట్టాలను %-% విస్తృత సంస్కరణలు భర్తీ చేశాయని, పోర్టు ఆధారిత అభివృద్ధిని పెంచడానికి, నీలి ఆర్థిక వ్యవస్థను విస్తరించడానికి, కొత్త జాతీయ క్రీడా విధానం ద్వారా బలమైన క్రీడా పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి రూపొందించిన ఆధునిక చట్రాలతో దీనిని రూపొందించామని ఆయన అన్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల సందర్భంగా ఇటీవల జరిగిన శాసనసభ అంతరాయాలను ప్రధాని మోదీ ప్రస్తావించారు. ప్రభుత్వం సంస్కరణలకు కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. "ప్రతిపక్షాలు సృష్టించిన అనేక అంతరాయాలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో సంస్కరణలలో నిమగ్నమై ఉంది" అని ఆయన అన్నారు.

# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అసెంబ్లీ కో కన్వీనర్ గా గొరిగే వెంకటేష్



**ఉప్పల్,ఆగస్టు 24 ( నమస్తే హైదరాబాద్):** భాగ్యనగర్ గణేష్ ఉత్సవా సమితి ఉప్పల్ శాఖ ప్రస్తుత కన్వీనర్ అరటికాయల వంశీకృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో గొరిగే వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఉప్పల్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవా సమితి పెద్దల సమక్షంలో మల్కాజ్గిరి పార్లమెంట్ కో కన్వీనర్ రెవెల్లి రాజు, ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ చల్ల ప్రభాకర్ లు ఉప్పల్ అసెంబ్లీ కో కన్వీనర్ గా ప్రకటించడం జరిగింది. ఈ సమావేశంలో ఉత్సవ సమితి పెద్దలు గొరిగే కృష్ణ, మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్ , రావుల బాలకృష్ణ గౌడ్,బొంగు రమేష్ గౌడ్,యు బి చారి,ఉత్సవ సమితి ప్రతినిధులు,మార్నెని ఫణిందర్, రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, బోరంపేట మురళి కృష్ణ, గొరిగే వెంకటేష్, వర్కల రాజేందర్ గౌడ్, తీగ విట్టల్ రావు, దువ్వాల రమేష్, నామ శ్రావణ్, ఆకుల రాకేష్, ఈదులకంటి నవీన్ గౌడ్, ఆకుల రిషికేష్, గుండె పునేందర్, తలారి విజయ్, దాడి సునీల్, సప్పిడి సందీప్ తదితరులు పాల్గొన్నారు,



# ముమ్మరంగా వరి నాట్లు

దహెగాం, ఆగస్టు 24 జిల్లాలో వరినాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఆలస్యంగా కురిసిన వర్షాలతో చెరువులు, ప్రాజెక్టులోకి నీరు చేరింది. దీంతో ఆయకట్టులో వరినాట్లు ముమ్మమరంగా కొనసాగుతున్నాయి. కూలీలు, రైతులకు వ్యవసాయ పనుల్లో బీజీ అయిపోయారు. ఇప్పటికే నారు పోసి భారీ వర్షాలు కురిస్తే నాట్లు వేసేందుకు అన్నదాతలు సిద్ధం చేశారు. జిల్లాలో 15 మండలాల్లో పరిధిలో ప్రాజెక్టులు, ఎరువులు, కుంటలు ఆలస్యంగా కురిసిన వర్షాలకు నిండుకొని జలకళను సంతరించుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా 58 వేల ఎకరాల్లో రైతులు వరి పంటను సాగు చేస్తున్నట్లు వ్యవసాయాధికారులు అంచనా వేశారు. జిల్లాలో దహెగాం మండలంలోనే అత్యధికంగా 9,800 ఎకరాల్లో వరి సాగు అవుతుందని చెబుతున్నారు.

# మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం

## పరమేశ్వర్ రెడ్డి పిలుపుతో ఉప్పల్ నుండి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు





**ఉప్పల్ ,ఆగస్టు 24 ( నమస్తే హైదరాబాద్):** మేడ్చల్ - మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం జిల్లా అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డిగారి ఆధ్వర్యం లో ఘనంగా జరిగింది. ఆదివారం జరిగిన కార్యాలయ ప్రారంభోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలి మేడ్చల్ కు వెళ్లారు. కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులు ఏఐసిసి తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ , టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ,శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, మాజీ ఏమ్మెల్యే లు మలిపెద్ది సుధీర్ రెడ్డి ,కూన శ్రీశైలం గౌడ్ ,మేడ్చల్,కూకట్పల్లి,కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ లు వజ్రేష్ యాదవ్ ,బండి రమేష్ ,కోలన్ హనుమంత్ రెడ్డి,టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి బూపతి రెడ్డి లు పాల్గొన్నారు.

# గణేశ్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- మల్కాజిగిరి జోన్ డీసీపీ పద్మజా రెడ్డి**

**గణపతి సేవలో భక్తులు, భక్తుల సేవలో రాచకొండ పోలీసులు**






**ఉప్పల్, ఆగస్టు 24 ( నమస్తే హైదరాబాద్ ):** గణపతి సేవలో భక్తులు, భక్తుల సేవలో రాచ కొండ పోలీసులని మల్కాజిగిరి జోన్ డిసిపి పద్మజా రెడ్డి అన్నారు. వినా యక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు వినాయక మండపాల నిర్వాహకులు సహకరించాలని పేర్కొన్నారు. శని వారం రాత్రి ఉప్పల్ లోని ఓ ఫంక్షన్ హాల్లో మండపాల నిర్వాహకులతో అతిథులు గా డిసిపి పద్మజ పాల్గొని ప్రసంగించారు. మెరుగైన భద్రత కోసం మంటపాల ప్రదేశాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకో వాలని అన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు సంబంధిత పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా తని ఖీలు నిర్వహించాలని అధికారులకు సూచనలు చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరిగితే ఆ వివరాలు నమోదు చేయడానికి ఒక వ్యవస్థను నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల మధ్య శబ్దస్థాయి పరిమితులు, లౌడ్ స్పీకర్ల పరిమిత వినియోగం పాటించాలని, నిమజ్జనం సమయంలో భద్రతా చర్యలు, నిర్దే శించిన మార్గాలు వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిష నల్ డిసిపి వెంకటరమణ, ఎసిపిలు చక్రపాణి, వెంకటరెడ్డి, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, జిహెచ్ఎంసి డిఈ వినల్ కుమార్ ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు. ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రావణ గాయత్రీ మహా యజ్ఞంలో ప్రత్యేక పూజ లో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**ఉప్పల్, ఆగస్టు 24 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్ లోని ఈస్ట్ కళ్యాణపురిలో ఉప్పల్ ఆర్య సమాజ్ తపస్య ఫౌండేషన్ ఆచార్యవేద సింధు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రావణ గాయత్రి మహా యజ్ఞంలో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

అనంతరం శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన శ్రీకృష్ణుడి చరిత్ర పై క్విజ్, ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటేషన్ కి విజేతలుగా గెలుపొందిన వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ శ్రావణ గాయత్రీ మహా యజ్ఞంలో పాల్గొన్న భక్తులందరికీ గాయత్రి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని తపస్య ఫౌండేషన్ ఆచార్యవేద సింధు వారు ఏర్పాటు చేయడం నిజంగా కూడా చాలా గొప్ప విషయమని కొనియాడారు. కార్యక్రమంలో తపస్య ఫౌండేషన్ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, కార్యదర్శి బొల్లా విజయ్ కుమార్, కోశాధికారులు పత్తిపాక లక్ష్మణ్, గంగాధర్ మహాజన్, మహేందర్ జైస్వాల్ ,పండిత్ విజయ్ కుమార్ మహిళలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్

**ధర్మసాగర్ ఆగస్టు 24 నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల పరిధిలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు గణేష్ నవరాత్రి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ ఏ ప్రవీణ్ కుమార్ అవగాహన సదస్సు నిర్వహించినారు. ఇట్టి సదస్సులో మండపం వద్ద గణేష్ నిమజ్జనం సమయంలో ఊరేగింపులను కరెంటు సంబంధించిన జాగ్రత్తలను తీసుకోవాలని పర్యావరణానికి హాని కలిగి ంచే బాణాసంచా వంటి వాటిని ఎక్కువగా వాడకూడదని ప్రజల ఆరోగ్యలను దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు గూర్చి వివరించడం జరిగినది



# ఉప్పల్ ముదిరాజ్ భవన్ కు మహార్దశ..!

పూర్తి స్థాయి అభివృద్ధికి కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి హామీ





**ఉప్పల్, ఆగస్టు 24 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ లోని ముదిరాజ్ భవన్ కు మంచి రోజులు రాబోతున్నాయి. ఆధునిక హంగులతో భవనం అందుబాటులోకి రానుంది. ఉప్పల్ ముదిరాజ్ భవన్ ను గతంలో కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి మున్సిపల్ నిధులతో నిర్మించారు. ఆ తర్వాత మిగతా పనులన్నీ కూడా పెండింగ్ లోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ముదిరాజ్ సంఘం ప్రతినిధుల ఆహ్వానం మేరకు ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి ,పరమేశ్వర్ రెడ్డి,ముదిరాజ్ భవనాన్ని పరిశీలించారు. ముదిరాజ్ భవన్ పూర్తి స్థాయిలో నిర్మాణానికి, ఇతర సౌకర్యాలను కూడా కల్పించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్ ,ఏ.ఈ. రాజ్ కుమార్ ,మహంకాళి కృష్ణ,మామిళ్ళ బాలరాజు,ఈగ బాలయ్య,ఈగ లక్ష్మణ్,రాపాక వెంకటేష్,ఈగ అంజయ్య,ఈగ శ్రీనివాస్,మహంకాళి రాజు,సల్లా ప్రభాకర్ రెడ్డి,తలారి జహంగీర్, కావలి రాము తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ ఫోటోగ్రాఫర్ సోమేశ్ కు సన్మానం చేసిన ఫోటోగ్రాఫర్స్




**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ గుమ్మడవెల్లి సోమేష్ కు జనగాం జిల్లా కేంద్రంలోని ఆదివారం ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్స్ వర్క్ షాప్ లో ఆయనకు శాలువా కప్పి పుచ్చగుచ్చం అందించి సన్మానం నిర్వహించిన ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్ జనగాం జిల్లా అధ్యక్షులు కాముని రాము, జిల్లా కార్యదర్శి కొంపెల్లి భాస్కర్, ముఖ్య సలహాదారుడు అమృత ఆంజనేయులు, జిల్లా సభ్యుడు నరేందర్, దేవరుప్పుల మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, ఉపాధ్యక్షుడు నల్ల సతీష్, వీరు నాయక్,నవీన్, వెంకట్, నరసింహులు, సంతోష్, యాకూబ్, తదితరులు, పాల్గొన్నారు.

# మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను ప్రారంభించిన కార్పొరేటర్ బన్నాల ప్రవీణ్

అన్ని దానాల కన్నా - రక్తదానం మిన్న : కార్పొరేటర్ బన్నాల

రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలువండి: కార్పొరేటర్ బన్నాల





**ఉప్పల్, ఆగస్టు 24 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ ఓం శాంతి ఓం వారి ఆధ్వర్యంలో ఉప్పల్ డివిజన్ లోని అపురూప హైట్స్ లో ఏర్పాటు ఏర్పాటుచేసిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు ను చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. రాజయోగిని దీదీ ప్రకాశమని జి 18వ ఆరోహణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. రక్తదానం అన్నిటికంటే శ్రేష్టమైన దానమని రక్త దానంతో ఒక వ్యక్తి జీవితాన్ని కాదు ఒక కుటుంబాన్ని ఆదుకున్న వాళ్ళమయితామని అన్నారు. రక్తదాన కార్యక్రమానికి విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ కూడా ఓం శాంతి ఓం వారు సంకల్పించిన లక్ష యూనిట్ల బ్లడ్ సేకరణ కార్యక్రమంలో తన కూడా భాగస్వామి అవుతానని బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. అనంతరం కార్పోరేటర్ గీతా ప్రవీణ్ బ్లడ్ డొనేట్ చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.

కార్యక్రమంలో అపురూప హైట్స్ అధ్యక్షులు రామ్ రెడ్డి, కార్యవర్గం ఓం శాంతి ఓం టీం మెంబెర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉచిత మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించిన కార్పొరేటర్ విజయ శ్రీ సయ్యద్ రజాలి



**కాజీపేట ,ఆగస్టు 24 (నమస్తే హైదరాబాద్):** హనుమకొండ జిల్లా కాజిపేట్ మండలం లో అల్ఫా ఒమేగా ట్రస్ట్ సహకారంతో మెడికవర్ హాస్పిటల్ వారి ఉచిత మెగా మెడికల్ క్యాంపును స్థానిక 63 వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రాజాలీ, కాంగ్రెస్ సీనియర్ లీడర్స్ ఎంవీ రాజు సమత ప్రారంభించారు. కార్యక్రమంలో బిషప్ జాన్ మార్కండేయ, నిఖిల్ జాన్, రోజ్ మేరీ, కార్డియాలజిస్ట్ షెఫీ గారు పాల్గొన్నారు. ఈ క్యాంపు లో బీపీ, షుగర్, ఈసీజీ, 2%ణ% ఎకో, ఉచిత డాక్టర్ కన్సులటేషన్ చేశారు.

# రామంతపూర్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో కరెంట్ షాక్ తగిలి చనిపోయిన కుటుంబాలను పరామర్శించిన ఎంపీ ఈటల రాజేందర్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు





**ఉప్పల్, ఆగస్టు 24 ( నమస్తే హైదరాబాద్ ):** రామంతపూర్ లో ఇటీవల శ్రీకృష్ణ జన్మాష్టమి ఊరేగింపు వేడుకలలో విద్యుత్ షాక్ కు గురైన బాధిత కుటుంబాలను మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు లు కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీకాంత్ రెడ్డి , సురేష్ యాదవ్ , రుద్ర వికాస్ , రాజేందర్ రెడ్డి , కృష్ణ యాదవ్ కుటుంబ సభ్యులను కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకొని వారిని పరామర్శించి వారికి పూర్తి అండదండగా ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మొద్దు నిద్ర వీడి వారిని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బండారు వెంకటరావు, రేవు నరసింహ కురుమ, కాపర్తి మోహన్ కృష్ణ, గడ్డం సాయికిరణ్, సర్వ సత్తయ్య యాదవ్, బోసాని బాబు యాదవ్, వేముల వెంకటరెడ్డి, పడిగం నాగేష్, ఎల్లా చారి, చింత కింది ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తవారికి 'రేషన్'..

ఆసిఫాబాద్, ఆగస్టు 24ఇటీవల కొత్త రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులకు సెప్టెంబరు 1 నుంచి బియ్యం పంపిణీ చేయనున్నారు. రేషన్ కార్డుల కోసం నిరీక్షించిన పేదలు సన్న బియ్యం అందుకోనున్నారు. గత నెలలో రేషన్ కార్డుల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా, జిల్లాలో ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, జిల్లా స్థాయి అదికారులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలను అడంబరంగా నిర్వహించారు. భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రజలు బియ్యం కోసం ఇబ్బందులు పడోద్దనే ఉద్దేశంతో జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన బియ్యం ఒకే సారి పంపిణీ చేశారు. ఈ కారణంగా కొత్త కార్డులు పొందిన వారికి సన్న బియ్యం పొందే అవకాశం దక్కలేదు. సెప్టెంబరు నుంచి వీరికి సైతం సన్న బియ్యం పంపిణీ చేసేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించడంతో కార్డులు పోందిన లబ్దిదారులు మొదటి సారి బియ్యం తీసుకొన్నారు. బియ్యంతో పాటు రేషన్ కార్డు ఆధారిత ప్రభుత్వ పథకాలను సైతం అర్హత సాధించడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

- ప్రస్తుతం జిల్లాలో..

ప్రస్తుతం జిల్లాలో మొత్తం 1,56,823 రేషన్ కార్డులు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామి ప్రకారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి కొత్త కార్డుల జారీ కోసం దరఖాస్తులు స్వీకరించింది. దరఖాస్తులు పరిశీలించిన అనంతరం అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేసింది. జిల్లాలో కొత్తగా 14,919 రేషన్ కార్డులు మంజూరయ్యాయి. గతంలో 1,14,904 రేషన్ కార్డులు ఉ ండగా 27,327 మెట్రిక్ టన్నుల బియ్యం ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా రేషన్ దుకాణాలకు సరఫరా చేసేవారు. ప్రస్తుతం పెరిగిన కార్డులకు అనుగుణంగా 30 వేలకు పైగా మెట్రిక్ టన్నుల బియ్యం అందనంగా సరఫరా చేసేందుకు పౌర సరఫఊాల శాఖ అధికారులు సన్నద్ధమవుతున్నారు. 1,56,823 రేష్ కార్డులకు సన్న బియ్యం అందించనున్నారు. అలాగే ప్రత్యేకంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పౌర సరఫరాల శాఖ మంత్రి ఫొటోలు ముద్రించి ప్రత్యేక బ్యాగును లబ్ధిదారులకు అందించనున్నారు. సంచిపై ఇందిరమ్మ అభయ హస్తం పేరుతో ఆరు గ్యారంటీలకు సంబంధించిన వివరాలు ముద్రించారు. కొన్నేళ్లుగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయక పోవడంతో వేలాది పేదలు బియ్యంతో పాటు ఆదాయ సమయంలో ఆరోగ్య శ్రీ ద్వారా పొందే వైద్య సేవలకు సైతం దూరమయ్యారు నూతన కార్డుల పంపిణీలో సమస్యలకు పరిష్కారం లభించింది.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు ...





**నమస్తే హైదరాబాద్ :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన పింగళి రాజిరెడ్డి, బండుగు వెంకటలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసాలకు వెళ్లి వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు... ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# ప్రజా ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఈ యాత్ర....



**నమస్తే హైదరాబాద్ :** హన్మకొండ జిల్లా డిసిసి భవన్ నందు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో హన్మకొండ డిసిసి అధ్యక్షుడు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జనహిత పాదయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖల మంత్రివర్యులు %ఢ% ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు శ్రీమతి ధనసరి అనసూయ ( సీతక్క), జనహిత పాదయాత్ర ఇంచార్జ్ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఠాగూర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, టిపిసిసి ఉపాధ్యక్షుడు %ఢ% జిల్లా పార్లమెంట్ ఇంచార్జి సత్యనారాయణ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపీలు బలరాం నాయక్, కడియం కావ్య, ఎమ్మెల్యేలు మామిడాల యశ్విసిని రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, ఐత ప్రకాష్ రెడ్డి, పైడాకుల అశోక్ లతో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు....

అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ:-...

రాహుల్ గాంధీ ఆలోచన మేరకు నిర్వహిస్తున్న ఈ పాదయాత్ర ద్వారా ప్రజల్లో కి ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ఫలాలు అందరికీ వివరించే విధంగా ప్రణాళికలు రూపొందించామని అన్నారు.

వర్ధన్నపేట శాసన సభ్యులు ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేతృత్వంలో పాదయాత్ర జరుగుతుందని మంత్రి అన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని జనహిత పాదయాత్ర వివరాలు:తేదీ : 25.08.2025 రోజున సాయంత్రం 04.00 గంటలకు, వర్ధన్నపేట మండలం, ఇల్లంద మార్కెట్ నుండి వర్ధన్నపేట టౌన్ అంబేద్కర్ సెంటర్ వరకు అనంతరం కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరుగుతుంది...

ఆయా జిల్లాల అధ్యక్షులు వారి నేతృత్వంలో పాదయాత్రని విజయవంతం చేసేలా సన్నద్ధం కావాలని మంత్రి పిలుపునిచ్చారు.

గడిచిన 20 నెలల్లో భారతదేశంలోనే ఏ ప్రభుత్వం చేపట్టలేని అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా అమలు జరుగుతున్న నేపథ్యంలో సవివరంగా ఈ యాత్ర ద్వారా ప్రజలకు వివరిస్తామని చెప్పారు.రాహుల్ గాంధీ చేపడుతున్న కార్యక్రమాలు,ఆలోచన విధానాలను వివరించే దిశగా సాగాలని ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు పాదయాత్ర దోహదపడుతుందని వివరించారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని ఇకపై అభివృద్ధి తో పాటు పార్టీ బలోపేతం,కార్యకర్తల అభివృద్ధి,పదవుల విషయంలో మరింత చురుకుగా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నూరుశాతం విజయం సాధించి తీరుతామని ఆశాభావం వ్యక్తంచేశారు.

వరంగల్ జిల్లా భద్రఖాలి అమ్మవారి ఆశీస్సులతో ఉమ్మడి జిల్లా నేతలు ఐకమత్యంతో సమన్వయంగా పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు.

సమావేశానికి ముందు నిన్న సాయంత్రం పరమపదించిన వామపక్ష సీపీఐ నేత సురవరం సుధాకర్ రెడ్డికి నివాళిగా మౌనం వహిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు....

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-..ఈ నెల 25వ తేదీన నా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జనహిత పాదయాత్రను వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామం నుంచి వర్ధన్నపేట టౌన్ అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించడం జరుగుతుంది. కావున ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జనహిత పాదయాత్ర కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు...నా వర్ధన్నపేట నియోజవర్గం నుంచి 5 వేల మందిని తరలిస్తాను... మిగతా నియోజవర్గాల నుంచి 1000 చొప్పున తీసుకువస్తే చాలు.. మొత్తం సుమారు 10వేల మంది నాయకులు కార్యకర్తలతో కనీవిని, ఎరగని రీతిలో జనహిత పాదయాత్ర ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సహకారంతో విజయవంతం చేసే విధంగా కృషి చేస్తానన్నారు...రేపు మండల స్థాయిలో ముఖ్య నేతలతో సమావేశం ఏర్పాటు చేస్తానన్నారు.కార్యకర్తలు, నాయకులు లేనిది పార్టీ రానున్న స్థానిక సంస్థలలో మీ అందరిని గెలిపించుకునే బాధ్యత మాది అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన మెజారిటీ మాదిరి పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు...పిసిసి రాష్ట్ర నాయకత్వం సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రామా గ్రామాన ప్రజల్లోకి చేరుకోవడమే లక్ష్యంగా కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు..ఈ కార్యక్రమంలో జనహిత పాదయాత్ర %ఢ% శ్రమదానం ఇంచార్జ్ జూలూరి ధన లక్ష్మి, పులి అనిల్, ఉమ్మడి వరంగల్ జిల్లా రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్, గ్రామ అధ్యక్షులు సీనియర్ నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు....

# శ్రావణమాస పొలాల అమావాస్య ప్రత్యేక పూజలు

## ఉప్పల్ బగాయత్ లోస్వయంభూ వెలసిన శ్రీ కాలభైరవ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు,





**ఉప్పల్, ఆగస్టు 24 ( నమస్తే హైదరాబాద్):**శ్రీ కాళీ సమేత కాలభైరవాయ నమః స్వయంభూ శ్రీ కాలభైరవ ఆలయం స్వయంభుగా వెలసి భక్తుల కోరికలను నెరవేర్చి ప్రతిరోజు ధూప దీప నైవేద్యాలు అందుకుంటున్న కాలభైరవ స్వామి ఆలయం నందు శనివారం శ్రావణమాస పొలాల అమావాస్య సందర్భంగా స్వామి వారికి ఉదయ%శీ% పంచామృత అభిషేకం, మహా హారతి, హెూమము అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి సుమారు 30 జంటలు అమావాస్య హెూమాలలో పాల్గొన్నారు పొలాల అమావాస్య సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తులు కూష్మా%శీ%డ దీపారాధన, కాకర,నారీకేల, కంద, దీపారాధన చేసి భైరవ అనుగ్రహం తో పాటు ఆలయ అర్చకులు కన్నయ్య పంతులు రామకృష్ణ పంతులు ఆశీర్వాదాలు తీసుకొని అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు పూజల ప్రభాకర్ షామీర్పేట రాకేష్ రెడ్డి షామీర్పేట వినోద్ రెడ్డి కంచ మీది శివయ్య కమ్మ లక్ష్మణ్ పొట్లూరి ఉపేందర్ బొమ్మల సుధాకర్ ఏం రమాకాంత్ రెడ్డి ఈగ సంతోష్, రెడ్డి గారి సంజీవరెడ్డి ఏలూరు నరసింహారెడ్డి శ్రీ స్వయంబు కాలభైరవ స్వామి దేవాలయ సేవా కమిటీ సభ్యులు అత్యధిక సంఖ్యలో కాలభైరవ స్వామి భక్తులు ఉప్పల్ భగాయత్ వాసులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

# మద్యం షాపులు కల్లుగీత సొసైటీలకు కేటాయించాలి

**మద్యం పాలసీ వలన గీత కార్మికులకు తీవ్ర నష్టం**

**గౌని సాంబయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్**

**కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు**

**కాజీపేట, ఆగస్టు 24 నమస్తే హైదరాబాద్** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం పాలసీ లిక్కర్ కంపెనీలకు, బడా వ్యాపారులకు లాభం చేకూర్చి లక్షలాది మంది ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తిని దెబ్బతీస్తుందని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గౌని సాంబయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు తెలిపారు. ఆదివారం కాజీపేటలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15% గౌడ్ లకు రిజర్వేషన్ వల్ల కొంతమంది గీత వృత్తి చేయని గౌడులకు ఉపయోగపడుతుంది తప్ప కల్లుగీత వృత్తి చేసే వాళ్లకి ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు.నూతన మద్యం పాలసీ వల్ల గీత వృత్తిని చేస్తున్న కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని, గతంలో కల్లుగీత కార్మిక సంఘం,గౌడ సంఘాలు ఆందోళన చేయగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చొరవతో గత టీఆర్ఎస్ ప్రభుత్వం గౌడులకు 15% రిజర్వేషన్స్ ఇచ్చిందని అన్నారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గతంలో కంటే ఎక్కువ 25 శాతం ఇస్తామని చెప్పి ఎప్పటిలాగానే 15% ఇచ్చారని అది కూడా గతంలో వలె గౌడులకె ఇస్తామంటున్నారని తెలిపారు. ఏ ప్రయోజనం కోసం రిజర్వేషన్స్ ఇచ్చారో అది నెరవేరదని తెలిపారు. అందుకని ప్రభుత్వం పునరాలోచించి ఇచ్చిన హామీ ప్రకారము 25% ఇవ్వాలని అది కూడా కల్లుగీత సొసైటీలకే



ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. 560 జీవో ప్రకారం గీత కార్మిక సొసైటీలకు తక్షణమే ఐదు ఎకరాల భూమికి కేటాయించి తాటి, ఈత మొక్కలను పెంచేందుకు కృషి చేసి వృత్తిని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా గౌరవ సలహాదారులు మోడెం రాజేందర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు నాగపూర్ రాజయ్య గౌడ్, జిల్లా నాయకులు చిర్ర నర్సింగ్ గౌడ్, పిల్లల సుధాకర్ గౌడ్, గీతా కార్మికులు పాల్గొన్నారు

# బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):**మియాపూర్ నరేన్ గార్డెన్ లోని శేర్లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రాన్నే కాకుండా హైదరాబాద్ మహానగరాన్ని ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దుకున్నామని శేర్లింగంపల్లిలోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక హైడ్రా పేరుతో నిరుపేదలను రోడ్డు మీద పడేయడం తప్పా చేసింది ఏమీ లేదని ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం మానవీయకోణంలో ఉంటే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత కోణంలో కొనసాగుతుందని ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత తెచ్చుకుందని,ఇప్పటికీ ప్రజలు కేసీఆర్ పాలనే కోరుకుంటున్నారని లేనిపోని హామీలు ఇచ్చి ప్రజల్ని మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో తిరిగి బీఆర్ఎస్ పార్టీ అఖండ విజయంతో మళ్ళీ అధికారంలోకి రాబోతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు ,నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సజావుగా గణేశ్ ఉత్సవాలు జరుపుకోవాలి....

**నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు:**

**సీపీ సుధీర్ బాబు ఐపీఎస్....**

**నమస్తే హైదరాబాద్ :**గణేష్ ఉత్సవాల బందోబస్తుపై అధికారులతో ఈరోజు రాచకొండ సిపి వీడియో కాన్ఫరెన్స్ త్వరలో ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై రాచకొండ పోలీస్ కమీషనర్ శ్రీ సుధీర్ బాబు, ఐపీఎస్. శనివారం అధికారులతో సిపి ఆఫీసు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారికి సూచనలు, దిశానిర్దేశం చేశారు.

కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో జరుపుకొనే అతిపెద్ద ఉత్సవాల్లో ఒకటైన వినాయక చవితి వేడుకలు ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడా అవాంఛిత సంఘటనలకు తావులేకుండా ప్రశాంతమైన వాతవరణంలో నిమజ్జనం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో, అధికారులు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలని, ఆయా ప్రాంతాల్లోని పౌరవిభాగాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

రానున్న గణేష్ నవరాత్రోత్సవాల ఏర్పాట్ల నిర్వహణ, భద్రతకు సంబంధించిన రాచకొండ



పోలీస్ అధికారులు, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక శాఖ, నీటి పారుదల శాఖ, వైద్యశాఖ, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా సజావుగా జరుపుకునేలా చూడాలన్నారు.నిమజ్జనానికి వచ్చే వారితో మర్యాదగా ఉండాలని, శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సీపీ సూచించారు. ఇన్ స్పెక్టర్లు అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలన్నారు. డయల్ 100 కాల్స్ కు సత్వరమే స్పందించాలని, సీసీటీవీలను విస్తృతంగా వినియోగించాలని, విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మండపాల్లో డిజె ఏర్పాటుకు అనుమతి లేదని మండపం నిర్వహకులు, కమిటీలకు అధికారులు వివరించి చెప్పాలని సూచించారు. భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకుని మండపాలలో క్యూలైన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. మండపాల్లో షార్ట్ సర్క్యూట్ జరగకుండా చోరవ తీసుకొవాలని, కరెంట్ షాక్ కొట్టకుండా మండపాల వద్ద ప్లాస్టిక్ పరదాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న గణేష్ మండపం నిర్వాహకుల కమిటీ వివరాలు తీసుకోవాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా, సరఫరాలో అంతరాయం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొవాలని ఆదేశించారు.

రౌడీ షీటర్, సంఘ విద్రోహశక్తులమిద మీద నిఘా ఉంచాలని సూచించారు. వినాయక మండపాల దగ్గర ఎటువంటి సమస్యలు, ఘర్షణలు లేకుండా చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక ప్రాంతాలు వుంటే బందోబస్తును పెంచాలని సూచించారు. అవసరమైన ప్రదేశాల్లో ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలందరూ గణేశ్ ఉత్సవాలను ఘనంగా, శాంతియుతంగా జరుపుకోవాలని, గణేష్ శోభాయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పోలీసులతో పటిష్టమైన బందోబస్తు, నిమజ్జనోత్సవానికి అవసరమైన పోలీస్ బందోబస్తు, స్విమ్మర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై సంబంధిత శాఖల సమన్వయంతో నిమజ్జనాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.అదేవిధంగా రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పరిస్థితిని పర్యవేక్షించాలని ట్రాఫిక్ అధికారులకు సూచించారు.

# ఆ ద్రుష్ప్రచారం నమ్మొద్దు..

పశ్చిమగోదావరి, ఆగస్టు24(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంపై కొంతమంది వైసీపీ నేతలు చేసే ద్రుష్ప్రచారం ఎవరూ నమ్మొద్దని ఏపీ మంత్రి నారాయణ సూచించారు. అమరావతి రాజధాని చాలా సేఫ్ అని స్పష్టం చేశారు. గత ఐదు సంవత్సరాలు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడు ముక్కలాట ఆడారని.. ఎక్కడా రాజధాని కట్టలేదని ధ్వజమెత్తారు. ఇవాళ(ఆదివారం) పశ్చిమగోదావరి జిల్లాలో మంత్రి నారాయణ పర్యటించారు. జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి నారాయణ పాల్గొని మాట్లాడారు. 2014, 2019లో రూ. 9 వేల కోట్లు రాజధానికి ఖర్చు పెడితే అదంతా నాశనం అయ్యిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అమరావతిలో అనేక సమస్యల్ని పరిష్కరించిందని ఉద్ఘాటించారు. అమరావతి క్యాపిటల్ సిటీ వర్క్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ కెనాల్, మూడు రిజర్వాయర్లు, 22,500 క్యూసెక్కుల వాటర్ పంప్ చేసే సిస్టం పనులను చాలా నాణ్యతగా చేపట్టామని వెల్లడించారు మంత్రి నారాయణ.వీటిని నెదర్లాండ్స్ వారి వద్ద డిజైన్ చేయించామని వివరించారు. అమరావతిపై జగన్ అండ్ కో అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రేపు మార్చి 31వ తేదీకి అధికారులకు 4000 అపార్ట్‌మెంట్‌లలో 250 అపార్ట్‌మెంట్లు తప్పా మిగతావి ఇచ్చేస్తున్నామని క్లారిటీ ఇచ్చారు. 360 కిలోమీటర్ల ట్రంకు రోడ్డు పనులను సంవత్సరంన్నర లోగా పూర్తి చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం.

హైదరాబాద్లో చాప కింద నీరులా డ్రగ్స్ దందా కొనసాగుతోంది. సిటీలో డ్రగ్స్ దందా పెరుగుతున్న కొద్దీ%ా% దాన్ని కట్టడి చేసేందుకు ఖాకీల నిఘా అదేస్థాయిలో పెరుగుతోంది. పోలీసుల కళ్లుగప్పి డ్రగ్స్ సరఫరా కొనసాగించినప్పటికీ ఏదో విధంగా ఖాకీలకు అడ్డంగా దొరికిపోతున్నారు. వెస్టన్ కల్చర్ మోజులో పడిన యువత డ్రగ్స్‌కి బానిసలవుతున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ పబ్బుల్లో మరోసారి డ్రగ్స్ బాగోతం బయటపడింది. అబిడ్స్‌లో 33 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నారు ఎక్సైజ్ పోలీసులు. బెంగళూరులో ఈ డ్రగ్స్‌ను ముగ్గురు యువకులు కొనుగోలు చేసినట్టు గుర్తించారు. 9వేలకు ఒక్కో గ్రాము కొనుగోలు చేసినట్లు విచారణలో తేలింది.నిందితులు మిస్బా ఉద్దీన్, అలీ అస్గర్, జుబేర్ అలీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడు అజీమ్ ఉద్దీన్ పరారీలో ఉన్నాడు. డ్రగ్స్‌తో పట్టుబడ్డ యువకుల్లో జుబేర్ అలీ యూఎస్ సిటిజన్ షిప్ కలిగి ఉన్నట్లు గుర్తించారు. నిందితులందరూ కూడా బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌కు ప్రాంతాలకు చెందిన సంపన్న కుంటుంబాలకు చెందిన వారిగా గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుల డ్రగ్స్ నెట్‌వర్క్‌పై పోలీసులు ఫోకస్ పెట్టారు. వీరి సెల్ ఫోన్ లలోని డేటా ను పరిశీలిస్తున్నారు.వీరికి డ్రగ్స్ ముఠాతో ఎవరెవరితో సంబంధం ఉంది అన్నదానిపై ఎక్సైజ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా వీరి దందా నగరంలో ఎక్కడ వరకు విస్తరించింది అన్నదానిపై కూపీ లాగుతున్నారు. వీరి దగ్గరి నుంచి డ్రగ్స్ సరఫరా ఎక్కడెక్కడికి జరుగుతుంది%ా%? పెడ్లర్‌గా ఎవరెవరు పని చేస్తున్నారు? డ్రగ్స్ వాడకం దారులు ఎవరు ? అన్న కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.




# ఉల్లి ధర తగ్గింది

మార్కెట్లో ఉల్లి ధర పడిపోయింది. ఇటీవల కురిసిన వర్షాలకు ఉల్లి తడిసిపోవడంతో ధర పతనమైంది. క్వింటా ఉల్లి సైజును బట్టి రూ. 500 నుంచి 1000 ధరకు విక్రయించారు. కర్నూ లు నుంచి 10 లారీల ఉల్లి తాడేపల్లిగూడెం మా ర్కెట్‌కు వచ్చింది. నాణ్యత తోపించడంతో కొను గోలు చేయడానికి చిరు వ్యాపారులు ముందుకు రాలేదని హోల్‌సేల్ వ్యాపారులు చెబుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిపోవడంతో బస్తాల్లో డ్యామేజ్‌లు వచ్చాయి. బస్తాల్లో ఉండ గానే కొంత ఉల్లి కుళ్లిపోయింది. ఎన్నడూ లేనివి ధంగా కర్నూల్‌లో ఈ సీజన్‌లో ఉల్లిని సాగు చేశారు. పెద్ద సైజుల్లో ఉల్లి వచ్చిందని రైతులు ఆనందపడ్డారు. మంచి ధర వస్తుందని ఆశగా ఎదరు చూశారు. తీరా వర్షాల ప్రభావంతో ఉల్లి తడిసింది. అయినకాడికి అమ్ముకోవాల్సి వచ్చింది.డిమాండ్ తగ్గని మహారాష్ట్ర ఉల్లి

మహారాష్ట్ర ఉల్లికి డిమాండ్ తగ్గలేదు. క్వింటా హోల్ సేల్ రూ.1500 నుంచి 2100 మ??ధ్య విక్ర యిస్తున్నారు. రిటెయిలర్స్ రూ.100కు నాలుగు కేజీలు, నాసిరకం కలిపి రూ.100కు 5 కిలోల వంతున అమ్ముతున్నారు. గత వారంతో పోలిస్తే మహారాష్ట్ర ఉల్లి ధరలో పెద్దగా వ్యత్యాసం లేదు.

కూరగాయలు ప్రియం

మార్కెట్‌లో కూరగాయల ధరలు పెరిగాయి. గత వారంతో పోల్చుకుంటే కిలోకు రూ.10పైగా పెరిగాయి. ఇటీవల భారీ వర్షాలకు కూరగాయ ల తోటలు దెబ్బ తినడంతో ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. వినాయక చవితి తరువాత నుంచి కూరగాయల ధరలు మరింత పెరుగుతాయని వ్యాపారులు చెబుతున్నారు. వర్షాల ప్రభావంతో తోటలు దెబ్బతినడంతో తోటలు తేరుకోవడానికి ఎక్కువ సమయం పడు తుందని చెబుతున్నారు. వినాయకచవితి వెళ్లిన తరువాత ఎక్కువగా ఉంటుందని చెబుతు న్నారు. దీనికితోడు దసరా ఉత్సవాలు తోడుకా వడంతో మరింత పెరిగే అవకాశం ఉ ంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వంగ కిలో రూ. 50 నుంచి 60, బీర రూ.30 నుంచి 50 దొండ రూ.30 నుంచి 40, దోస రూ.30 నుంచి 40, బెం డ రూ.30 నుంచి40, చిక్కుళ్లు రూ.110 నుంచి 120కు పెరిగింది. గత వారంతో పోలిస్తే కిలోకు రూ.10 పెరిగాయి. అగాకర మాత్ర దిగి వచ్చింది. కిలో రూ.200 ఉ ండే ఆగాకర కాయలు రూ.160కు విక్రయిస్తున్నారు.



చికెన్ ధర మారలేదు

మార్కెట్‌లో చికెన్ ధరలు ప్రస్తుతం నిలక డగా ఉన్నాయి. గతవారం బ్రాయిలర్ కిలో రూ. 220 ఉ ండగా ఈ వారం కూడా అదేస్థాయిలో ఉంది. లేయర్ కిలో రూ.200కు అమ్ముతున్నారు. వీటి ధరలు వినాయక చవితి తరువాత తగ్గవ చ్చని వ్యాపారులు చెబుతున్నారు.

# రాజ్‌మా సాగుకు ఇదే అదును



జిల్లాలో ముందస్తు రబీ పంటగా సాగు చేసే రాజ్‌మా నాట్లకు రైతులు సన్నద్ధం కావాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. దక్షిణ భారతదేశంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో మాత్రమే ఆదివాసీ రైతులు సంప్రదాయేతర పంటగా రాజ్‌మాను సాగు చేస్తున్నారు. తొలి రోజుల్లో పాడేరు, రంపచోడవరం ఐటీడీఏల పరిధిలో సుమారు 20 వేల హెక్టారుల్లో రాజ్‌మా పంటను రైతులు సాగు చేసేవారు. కాలక్రమంగా ప్రతికూల వాతావరణ పరిస్థితులు, నాణ్యమైన విత్తనం కొరత కారణంగా సాగు విస్తీర్ణం పడిపోయింది. ప్రస్తుతం పాడేరు డివిజన్ పరిధిలో 10,531 హెక్టార్లలో మాత్రమే ఆదివాసీ రైతులు రాజ్‌మా పంటను సాగుచేస్తున్నారు. రాజ్‌మాలకు అంతర్జాతీయ మార్కెట్‌లో అత్యధిక గిరాకీ వుంది. రాజ్‌మాలో పోషక విలువలు పుష్కలంగా వుండడంతో అల్లూరి జిల్లాలో పండించిన రాజ్‌మాలు 60 శాతం ఉత్తర భారతదేశానికి ఎగుమతి చేస్తున్నారు. కిలో రాజ్‌మాకు రైతులకు రూ.70 నుంచి రూ.90 ధర లభిస్తుంది. రాజ్‌మా సాగులో ఆదివాసీ రైతులు ఆధునిక శాస్త్రీయ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చునని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

విత్తన రకాలు..

వ్యవసాయశాఖ ఏపీ సీడ్స్ ద్వారా చింతపల్లి రెడ్, చింతపల్లి వైట్ రకాల విత్తనాలను పంపిణీ చేస్తున్నది. చింతపల్లి రెడ్ రకం 90–95 రోజుల పంట, హెక్టారుకు 15–16 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. చింతపల్లి వైట్ 80–85 రోజుల పంట, హెక్టారుకు 12–14 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది.

నాట్లు, విత్తన మోతాదు..

రాజ్‌మాను ఆగస్టు నెలాఖరు నుంచి సెప్టెంబరు నెలాఖరు వరకు నాట్లు వేసుకోవచ్చు. నీటి సౌకర్యం వుంటే జనవరిలోనూ నాట్లు వేసుకోవచ్చు. ఎకరాకు 20 కిలోల విత్తనం అవసరం. విత్తనం వేయడానికి నేలను బాగా దున్ని చక్కని పదును చేసుకోవాలి. విత్తేటప్పుడు వరుసలలో 30 సెంటీమీటర్లు, మొక్కల మధ్య 10 సెంటీమీటర్ల దూరాన్ని పాటిస్తూ నాటుకోవాలి. రైతులకు వ్యవసాయశాఖ విత్తనశుద్ధి చేసిన విత్తనాలను అందజేస్తున్నది.

పోషక యాజమాన్యం

ఏజెన్సీ ప్రాంతంలో పశువుల గెత్తం అధికంగా లభిస్తుంది. పశువులగెత్తం అధికంగా వేసుకోవడం వల్ల రసాయన ఎరువులు తగ్గించుకోవచ్చు. ఆఖరి దుక్కిలో ఎకరానికి 10 కిలోల నత్రజని, 24 కిలోల భాస్వరం, 8 కిలోల పొటాష్ ఎరువులు వేసుకోవాలి. పంట పూత సమయంలో ఎకరానికి 20 కిలోల యూరియాను నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు వేసుకోవాలి.

90 శాతం రాయితీపై విత్తనాలు

ఆదివాసీ రైతులకు 90 శాతం రాయితీపై రాజ్‌మా విత్తనాలను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్నది. ఈ ఏడాది ముందుగానే రైతులకు విత్తనాలు అందించేందుకు వ్యవసాయశాఖ ఏర్పాట్లు చేసింది. గత ఏడాది వ్యవసాయశాఖ ద్వారా పాడేరు రెవెన్యూ డివిజన్ పరిధిలో 11 మండలాలకు 4,500 క్వింటాళ్ల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ ఏడాది 4,900 క్వింటాళ్లను రైతులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

## మరో బాంబ్ పేల్చిన వాతావరణ శాఖ.
## వచ్చే 3 రోజులు భారీ వర్షాలు..

తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.. ఈ క్రమంలో వాతావరణ శాఖ మరో కీలక అప్డేట్ ఇచ్చింది.. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని .. దీని ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఐఎండి సూచనల ప్రకారం రేపు వాయువ్య బంగాళాఖాతంలో ఒడిశా పశ్చిమ బెంగాల్ తీరాలకు ఆనుకుని అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో రానున్న మూడు రోజులు ఉత్తరాంధ్రలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

ఉత్తరాంధ్ర తీరం వెంబడి ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని సూచించారు. భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించారు. అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదన్నారు. రానున్న మూడు రోజులు వాతావరణం క్రింది విధంగా ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు.

సోమవారం (25-08-25): శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

మంగళవారం (26-08-25): శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

బుధవారం(27-08-25): శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు.

తెలంగాణ వెదర్ రిపోర్ట్..

ఇదిలాఉంటే.. వచ్చే మూడు రోజులు తెలంగాణలో కూడా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.. వచ్చే మూడు రోజులు ఉరుములు మెరుపులతో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.. ఈ క్రమంలో వాతావరణ శాఖ మరో కీలక అప్డేట్ ఇచ్చింది.. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని .. దీని ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉరుములు మెరుపులతో వర్షాలు కురుస్తాయని తెలిపింది.



# సర్టిఫికెట్ల పరిశీలనకు సన్నాహాలు

**రాయలసీమ వర్సిటీ, శ్రీరాఘవేంద్ర, శ్రీనివాస్ బీఎడీ కళాశాలల్లో కేంద్రాలు**

**54 బందాల ఏర్పాటు**

**డీఎస్సీ అభ్యర్థులు అన్ని ధ్రువీకరణ పత్రాలు సిద్ధం చేసుకోవాలి**

**సెల్‌ఫోన్‌కు వచ్చే మెసేజ్ మేరకు పరిశీలనకు హాజరు కావాలి**

కర్నూలు, ఆగస్టు 24 ఎన్నో ఏళ్ల తరువాత కూటమి ప్రభుత్వం డీఎస్సీ–2025 నిర్వహించింది. శుక్రవారం రాత్రి మెరిట్ జాబితా ప్రభుత్వం విడుదల చేసింది. కాబోయే గురువులు ఎవరో ఇప్పటికే తెలిసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 9 గంటల నుంచి సర్టిఫికెట్ల పరిశీలన ఉండాలి. తక్కువ సమయం ఉండడంతో వాయిదా వేసినట్లు తెలుస్తోంది. ఎంపికైన అభ్యర్థులు తమ సెల్‌ఫోన్‌కు వచ్చే మెసేజ్ వివరాల మేరకు సర్టిఫికెట్ల పరిశీలన కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుందని విద్యా శాఖ అధికారులు తలిపారు. అలాగే.. ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులు విద్యార్హత, కుల, ఆదాయం, స్థానికత(నేటివిటీ), దివ్యాంగులైతే వారి అర్హత ధ్రువపత్రాలు (సర్టిఫికెట్లు) పరిశీలన ఉంటుంది. ఎంతో కష్టపడి పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపి ఉపాధ్యాయ ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులు ఏ ఒక్క సర్టిఫికెట్ చూపించకపోయినా చిక్కుల్లో పడడమే కాదు.. ఉద్యోగమే కోల్పోయే ప్రమాదం ఉంది. దీంతో ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఉద్యోగానికి దరఖాస్తు చేసే సమయంలో ఏఏ సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేశారో.. ఆ సర్టిఫికెట్లు పరిశీలనలో తప్పకుండా చూపించాలని కర్నూలు జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్.శ్యామ్యూల్ పాల్ ఆంధ్రజ్యోతికి వివరించారు.ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ)లో తెలుగు, హిందీ, ఇంగ్లీష్, నాన్ లాంగ్వేజ్ సబ్జెక్టులు భౌతిక శాస్త్రం, జీవ శాస్త్రం, గణితం, సాంఘిక శాస్త్రం (షోషియల్ స్టడీస్), ఎస్జీటీ టీచర్లు, పీఈటీలు, టీజీటీ ఇంగ్లీష్.. ఇలా వివిధ సబ్జెక్టుల్లో 2,645 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ–2025 నిర్వహించింది. రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా ఖాళీలు ఉండడంతో జిల్లా నుంచే కాకుండా నాన్ లోకల్ కేటగిరీలో ప్రతిభ చూపిపేందుకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచే కాకుండా తెలంగాణ రాష్ట్రం నుంచి కూడా పెద్ద సంఖ్యలో దరఖాస్తు చేసి పరీక్షలు రాశారు. 53,787 మంది అభ్యర్థులు మెరిట్ జాబితా వచ్చింది. వీరిలో రిజర్వేషన్లు ప్రకారం ఒక్కో పోస్టుకు ఒకరిని చొప్పున 2,645 మంది రేపటి ఎంపికైన అభ్యర్థులు (సెలెక్టెడ్ లిస్ట్) జాబితాను ఆదివారం రాత్రి విడుదల చేసి అభ్యర్థులకు నేరుగా మెసేజ్‌లు పంపుతున్నట్లు తెలిసింది. విద్యాశాఖ నుంచి మెసెజ్ మేరకు అభ్యర్థులు ఇంటిమేషన్ లెటర్ డౌన్‌లోడ్ చేసుకొని.. మెసేజ్‌లో పేర్కొన్న తేది, సమయంలో సబంధిత పరిశీలన కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుంది.సర్టిఫికెట్ల పరిశీలనకు 54 బృందాలుఎస్జీటీ అభ్యర్థులకు కర్నూలులోని రాయలసీమ విశ్వవిద్యాలయంలో ఎస్జీటీ అభ్యర్థులకు, నన్నూరు సమీపంలో మారుతి ఎస్టేట్ శ్రీరాఘవేంద్ర బీఎడ్ కళాశాలలో స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ) లాంగ్వేజ్ అభ్యర్థులకు, నన్నూరు సమీపంలో మారుతీ ఎస్టేట్–2లో ఉన్న శ్రీనివాస బీఎడ్ కళశాలలో స్కూల్ అసిస్టెంట్ నాన్–లాంగ్వేజ్ అభ్యర్థులకు పరిశీలన కేంద్రాలు ఏర్పాటు చేశారు. 54 బృందాలను ఎంపిక చేశారు. ఒక్కో బృందంలో మండల విద్యా అధికారి (ఎంఈవో), ప్రధానోపాధ్యాయుడు, డిప్యూటీ సహసీల్దారు, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉంటారు. ఆరు బృందాలను ఒక బ్లాక్‌గా విభజించి, ప్రతి బ్లాక్‌కు సాంఘిక సంక్షేమం, బీసీ, ఎస్టీ, సైనిక్ సంక్షేమ శాఖ ప్రతినిధులు కూడా ఉంటారు. దివ్యాంగుల అభ్యర్థులు వారి అంగవైకల్యం నిర్ధారణ కోసం మెడికల్ బోర్డుకు పంపుతారు. వినికిడి లోపం కలిగిన వారిని విశాఖ పంపించి ధ్రువీకరిస్తారని డీఈవో తెలిపారు. పరిశీలన కేంద్రాల్లో ఏర్పాట్లను ఆదివారం డీఈవో శ్యామ్యూల్‌పాల్ తనిఖీ చేశారు. పరిశీలన కేంద్రాలు ఏర్పాటు చేసిన వర్సిటీ క్యాంపస్‌లోకి అభ్యర్థితో పాటు సహాయకుడు ఒకరిని అనుమతిస్తారు. అవసరమైన తాగునీరు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు.ఈ సర్టిఫికెట్లు తప్పనిసరివిద్యార్హత ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఇటీవల తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రం, నేటివిటీ సర్టిఫికెట్, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు రూ.8లక్షలలోపు ఆదాయం ఉన్నట్లు ధ్రువీకరించే ఆదాయ ధ్రువపత్రంతో పాటు గెజిటెడ్ అధికారితో ధ్రువీకరించిన మూడు సెట్లు సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు, ఐదు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో ధ్రువపత్రాల పరిశీలనకు హాజరు కావాల్సి ఉంటుంది. అభ్యర్థులు వారి సెల్‌ఫోన్‌కు వచ్చిన మెసేజ్ ప్రకారం ఆ తేదిన తేది, సమయానికి సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరు కాకపోతే వారి అభ్యర్థిత్వం రద్దు చేసి, ఆ తరువాత మెరిట్ ఉన్న అభ్యర్థిని సర్టిఫికెట్ల పరిశీలను పిలుస్తారు. నిర్లక్ష్యం చేస్తే ఉద్యోగం కోల్పోయే ప్రమాదం ఉండడంతో అభ్యర్థులు అన్ని సర్టిఫికెట్లతో నిర్దేశించిన తేదీన హాజరు కావాలని విద్యా శాఖ అధికారులు తెలిపారు.

# యాదగిరిక్షేత్రం.. భక్తజనసంద్రం

యాదగిరిగుట్ట, ఆగస్టు 24 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రం భక్తజనసంద్రమైంది. స్వామివారిని దర్శించుకునేందుకు ఆదివారం రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులతో ఉభయ క్యూలైన్లు, ఆలయ తిరువీధులు కిక్కిరిశాయి. ఇష్టదైవాల దర్శనార్థం అధిక సంఖ్యలో భక్తులు వాహనాలపై తరలివచ్చారు. 52 వేల మంది భక్తులు నృసింహుడిని దర్శించుకోగా, ప్రత్యేక, ధర్మదర్శనం క్యూలైన్లలో ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులతో రద్దీ కొనసాగింది. ఉదయం, సాయంత్రం బ్రేక్ దర్శనం, మధ్యాహ్నం రాజభోగం (ఆరగింపు) మూడు గంటల పాటు ఉభయ క్యూలైన్లలో భక్తులు వేచి ఉన్నారు. ప్రత్యేక దర్శనానికి గంట, ఉచిత దర్శనానికి రెండు గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ. 55.16లక్షల ఆదాయం సమకూరినట్లు ఈవో ఎస్. వెంకట్రావు తెలిపారు. స్వామిని ఎంబీసీ కార్పొరేషన (తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ అభివృద్ధి సంస్థ) చైర్మన జెరిపేటి జైపాల్ కుటుంబ సమేతంగా దర్శించుకుని గర్భాలయంలోని స్వయంభువుల వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వేద పండితు లు ఆయనకు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు లడ్డూ ప్రసాదం అందజేశారు. వారిని ఆదివారం సాధారణ పరిపాలన కార్యదర్శి (సెక్రటరీ జనరల్ అడ్మినిస్ట్రేషన) రఘునందన కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. గర్భాలయంలోని స్వయంభులకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ముఖ మండపంలో పండితులు వారికి వేద ఆశీర్వచనం చేయగా స్వామివారి చిత్రపటం, లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

# జనం కోసమే జనహిత పాదయాత్ర...ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





జనహిత పాదయాత్రను నియోజకవర్గంలో విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన...ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

పెట్టిన పథకాలు నడుస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడం కోసమే జనహిత పాదయాత్ర

జనహిత పాదయాత్ర ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకోనున్న మీనాక్షి నటరాజన్

ఈరోజు వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తేదీ:25-08-2025 రోజున వర్ధన్నపేట నియోజకవర్గంలో జరిగే జనహిత పాదయాత్ర విజయవంతం చేయడం కోసం పార్టీ శ్రేణులను సమాయత్తం పరచడానికి సన్నద్ధం చేయడానికి వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...జనహిత పాదయాత్ర ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లనున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతోపాటు ప్రభుత్వం చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియపరచడం కోసమే జనహిత పాదయాత్ర అని అన్నారు.

వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ జనహిత పాదయాత్రను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు విలేఖర్లతో మాట్లాడుతూ గత పాలకులు వర్ధన్నపేట నియోజకవర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగింది.కేవలం 20 నెలల సమయములోనే 200 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ,100 పడుకల ఆసుపత్రి,మున్సిప్ కోర్టు,ఒక్క సబ్ జైలు,మినీ క్రీడా స్థలం ఇవి అభివృద్ధికి మచ్చు తునక, సంక్షేమము గత 10 సంవత్సరాల కాలంలో లేని,కానివి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి సర్కారు కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు,సన్న బియ్యం,సన్న వడ్లకు క్వింటాలు కు 500/- బోనసు,ఏక కాలంలో రెండు లక్షల రైతు రుణ మాఫీ,రైతు భరోసా ద్వారా సంవత్సరానికి ఎకరానికి 12 వేల రూపాయల పెట్టుబడి సహాయం ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సుల ప్రయాణం,ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కారు,బిసి లకు 42 శాతం రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ,కుల గణన ఈ ఈ విధమైన సంక్షేమ కార్యక్రమాలు బీజేపీ పాలిత రాష్ట్రాలలో జరుగుచున్నాయా ? ప్రజలు గమనిస్తున్నారు, బారసా నాయకులు ఒక్క చీకటి ఒప్పందంలో బీజేపీ పార్టీ కి అంట కాగుతున్నారు,ఎందుకంటే వారు ఈ రాష్ట్రములో దోసుకున్న డబ్బును కాపాడుకోవడానికే రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. ఈ కార్యక్రమములో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం,కిసాన్ సెల్ వరంగల్ జిల్లా చైర్మన్ బొంపెల్లి దేవేందర్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆబిడి రాజ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, జిల్లా సీనియర్ నాయకులు కుందూరు వెంకట్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోషాల వెంకన్నగౌడ్,టౌన్ ప్రసిడెంట్ మైస సురేష్,పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటో త్ శ్రీనివాస్ నాయక్, ఐనవోలు మండల అధ్యక్షుడు మహేష్ గౌడ్, పిన్నింటి అనిల్ రావు, హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ పింగళి వెంకట్ రామ్ రెడ్డి,నియోజక వర్గ ముఖ్యులు పాల్గొనడం జరిగింది.

# తొర్రూరులో ఘనంగా రెడ్డి సంక్షేమ పరివార్ 13వ వార్షికోత్సవల్లలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టిపిసిసి వైఎస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి









**నమస్తే హైదరాబాద్ :** తొర్రూరు మండలంలోని రెడ్డి గార్డెన్స్ లో రెడ్డి సంక్షేమ పరివార్, తొర్రూరు వారి ఆధ్వర్యంలో 13వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహంగా, అంగరంగ వైభవంగా జరిగాయి..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రెడ్డి హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

వేడుకల్లో భాగంగా సమాజ సేవను ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్న రెడ్డి సంక్షేమ పరివార్ తరఫున, 13 మంది రెడ్డి వితంతువులకు కుట్టుమిషన్లు పంపిణీ చేసి, వారు ఆర్థికంగా మారేందుకు ప్రోత్సాహం కల్పించారు. అలాగే, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 34 మంది పేద రెడ్డి విద్యార్థులకు ఆర్థిక సహాయాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.సమాజంలో వెనుకబడిన వారికి చేయూతనివ్వడం, విద్యను ప్రోత్సహించడం మనందరి బాధ్యత. రెడ్డి సంక్షేమ పరివార్ చేస్తున్న ఈ కార్యక్రమం అభినందనీయం అని అన్నారు.టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ. అనాథలు, వితంతువులు, పేద విద్యార్థులకు చేయూతనివ్వడం ద్వారా సమాజం ముందుకు తీసుకెళ్లే మంచి ప్రయత్నం ఇది. ఇలాంటి సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ నా సంపూర్ణ సహకారం ఉంటుంది అని పేర్కొన్నారు..ఈ వేడుకలో రెడ్డి సంక్షేమ పరివార్ అధ్యక్షులు ముద్దం విక్రమ్ రెడ్డి, కార్యదర్శి సత్యానారాయణ రెడ్డి, ట్రెజరర్ రవీందర్ రెడ్డి, అలాగే డా. రాజేందర్ రెడ్డి, అనుమండ్ల దేవేందర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.. కార్యక్రమం విజయవంతంగా ముగిసేలా కృషి చేసిన తొర్రూరు రెడ్డి సంక్షేమ పరివార్ సభ్యులు, స్థానిక రెడ్డి సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాన్ని విజయవంతం చేశారు..

# ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ!



పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయింపు విషయంలో బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదుపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. శాసనసభ స్పీకర్ కార్యాలయం నుంచి పార్టీ మారిన ఎమ్మెల్యేలకు పంపించారు. స్పీకర్ నోటీసులపై గద్వాల %మీూా% బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ 3 నెలల్లోగా తన దగ్గరకు వచ్చిన అనర్హత పిటిషన్లపై విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని ఇప్పటికే సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశించింది. పార్టీ ఫిరాయింపుల అభియోగాలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేల్లో ఎవరైనా విచారణను మరింత జాప్యం చేసే ప్రయత్నాలు చేస్తే, అనుమతించవద్దని కూడా సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ అలా ఎవరైనా చేస్తే.. ఆ ఎమ్మెల్యేకు ప్రతికూలంగా నిర్ణయం తీసుకోవచ్చని స్పీకర్‌కు సూచించింది. ఈ క్రమంలో ఎమ్మెల్యేలకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ నోటీసులు జారీ చేశారు.సుప్రీంకోర్టు ఆదేశాల పార్టీ మారిన ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులు జారీ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ అడ్వొకేట్ జనరల్, సీనియర్ న్యాయవాదులతో స్పీకర్ చర్చించించినట్లు సమాచారం. ఆ తర్వాతే ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు పంపినట్లు తెలుస్తోంది. అయితే 10 మంది ఎమ్మెల్యేల్లో ఐదుగురికి శుక్రవారం(ఆగస్టు 22) నోటీసులు పంపించారు. వీరి విచారణ ముగిసిన తర్వాత మరికొందరికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది. వచ్చే వారం నుంచి వీరి విచారణ ప్రారంభమయ్యే అవకాశం ఉందని స్పీకర్ కార్యాలయ వర్గాలు తెలిపాయి.పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలలో పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కడియం శ్రీహరి, దానం నాగేందర్, సంజయ్ కుమార్, తెల్లం వెంకట్రావు, కృష్ణమోహన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, అరెకపూడి గాంధీ, కాలె యాదయ్య, ప్రకాశ్‌గౌడ్‌లపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్?ఎస్? సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు విచారణ జరిపిన సుప్రీంకోర్టు, వారందరికీ నోటీసులు ఇచ్చి, వివరణ తీసుకోవాలని ఆదేశించింది. స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏం చేస్తారన్నదీ సర్వత్రా ఆసక్తికరంగా మారింది. నోటీసులు అందుకున్నా వారిలో గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి కూడా ఉన్నారు. నోటీసులపై ఆయన స్పందించారు. స్పీకర్ కార్యాలయం నుండి నోటీసు అందినట్లు తెలిపారు. దానిపై న్యాయనిపుణులతో చర్చించి, స్పీకర్‌కు వివరణ ఇస్తానని ఆయన తెలిపారు. తాను పార్టీ మారలేదని, టెక్నికల్‌గా బీఆర్ఎస్‌లోనే ఉ న్నానని స్పష్టం చేశారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశానని తెలిపారు. ఇప్పటికీ తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నానని స్పష్టం చేశారు.

# కిషన్‌రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారు.. మంత్రి తుమ్మల ఫైర్

హైదరాబాద్, ఆగస్టు24(ఆంధ్రజ్యోతి): యూరియా పక్కదారి పట్టిందనే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలను తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుతీవ్రంగా ఖండించారు. వాస్తవాలు పక్కదారి పట్టేలా కిషన్ రెడ్డి వ్యాఖ్యలు ఉ న్నాయని ధ్వజమెత్తారు. ఇవాళ(ఆదివారం) తెలంగాణ సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మీడియాతో మాట్లాడారు. 11ఏళ్లుగా లేని యూరియా కొరత ఇప్పుడు ఎందుకు వచ్చిందో కిషన్ రెడ్డికి తెలియదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు.యూరియా సరఫరాలో జియో పాలిటిక్స్, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఎర్ర సముద్రంలో నౌకాయానం నిలవడంతో యూరియా ఇంపోర్ట్ ఆగిపోయిందని చెప్పుకొచ్చారు. కిషన్ రెడ్డి డిమాండ్‌కు తగ్గ స్థాయిలో సరఫరా లేదని చెబుతూనే మరోపక్క యూరియా పక్కదారి పడుతోందని ఆరోపణలు చేయడం వారి ద్వంద వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. యూరియా దిగుమతులు లేక దేశీయంగా ఉత్పత్తి డిమాండ్‌కు తగ్గ స్థాయిలో లేక నెలకొన్న కొరతపై వాస్తవాలు దాచిపెడుతున్నారని ఫైర్ అయ్యారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో యూరియా కొరత నెలకొంటే రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లడం కిషన్ రెడ్డి స్థాయికి తగదని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



# సెర్ప్ ద్వారా ఇక కొత్త సంఘాలు

నార్కట్‌పల్లి, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ద్వారా ఇక కొత్త సంఘాలు రానున్నాయి. ఇంతకాలం కేవలం మహిళలతోనే స్వయం సహాయక సంఘాలు ఏర్పడగా తాజాగా వృద్ధులు, కిశోర బాలిక లు, దివ్యాంగులు (స్త్రీలు, పురుషులు) సెర్ప్ ద్వారా కొత్త సంఘాలుగా ఏ ర్పాటు కానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి మందిని సంఘాల్లో చేర్పించడం ద్వారా వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా నే కొత్త సంఘాల ఏర్పాటుకు సెర్ప్ వినూత్నంగా శ్రీకారం చుట్టింది. ఈ సంఘాల ఏర్పాటును కేవలం ఆర్థిక కోణంలోనే కాకుండా సామాజిక కోణంలో ఆలోచించిన ప్రభుత్వం వృద్ధులను, కిశోర బాలికలను, దివ్యాంగులను కూడా సంఘాలుగా ఏర్పాటు చేసి వారికి సామాజిక ఆసరాగా నిలవాలని భావిస్తుంది. ఇందులో భాగంగానే ఇప్పటికే ఉన్నతాధికారుల నుంచి అందిన ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు కొత్తగా ఏర్పడే సంఘాల ఏర్పాటుకు సదరు కేటగిరీకు చెందిన వారిని గుర్తించే పనిలో మండల స్థాయిలో సెర్ప్ ఉద్యోగులు నిమగ్నమయ్యారు. ఈనెలాఖరులోగా వారిని గుర్తించి సం ఘంగా ఏర్పడటంతో పాటు ఖాతాలను తెరిచేలా సన్నాహాలు చేస్తున్నారు. ఇదీ ప్రభుత్వ ఉద్దేశం మహిళలు పొదుపు సంఘాలుగా ఏర్పడిన విషయం పాఠకులకు విదిత మే. సంఘాల్లో ఉన్న ఎంతో మంది మహిళలు పొదుపు డబ్బుల రుణం ద్వారా కుటీర ఉపాధి వనరులను, చిన్న చిన్న వ్యాపారాలను ఏర్పాటు చేసుకుంటూ కుటుంబ ఆర్థిక స్వావలంబనలో మహిళల పాత్రను మరింత ఇ నుమడింపజేస్తున్నారు. అయితే ఇదే సందర్భంలో వయస్సు మీరి ఇంటికే పరిమతమై తాము ఒంటరిగా ఉన్నామనే ధ్యాసతో వృద్ధులు మానసిక వ్య థకు గురికాకుండా సంఘంగా ఏర్పడటం ద్వారా వారిలో నవచైతన్యాన్ని త న కోసం నలుగురు ఉన్నారనే మానసిక స్థైర్యాన్ని పొందే అవకాశం ఉం టుందని ప్రభుత్వం భావించింది. వీరిని కూడా సంఘాలుగా ఏర్పడేలా వినూత్న ఆలోచన చేసింది.

# సేవాభావంతో వైద్య సేవలందించాలి

: ప్రతి వైద్యుడు సేవాభావంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని ఐఎంఏ జి ల్లా అధ్యక్షుడు పూజారి రమణ, టీఎస్ఎండీసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎగ్గెన శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని హైలైఫ్ కా న్ఫరెన్స్ హాలులో మెడికల్ ఎతిక్స్ అండ్ లీగల్ ఇంప్లికేషన్ సమా వేశం లో నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని విభాగాల వైద్యులు పాల్గొ న్నారు. వారు మాట్లాడుతూ వైద్య వృత్తిలో నిజాయితీ ఎంతో ముఖ్య మని ప్రతి వైద్యుడు నిబద్ధతతో కూడిన వైద్య సదుపాయాలను అం దించి సమాజం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. అర్హ త లేకున్నా వైద్య సదుపాయాలు అందించి చిక్కుల్లో పడవద్దని, సమా జంలో గౌరవ ప్రదమైన పరిస్థితిలో వైద్యుల సేవా నిరతిని చాటుకో వాలన్నారు. నకిలీ వైద్యులు సర్టిఫికెట్లు లేని వైద్యుల పట్ల అప్రమత్తం గా ఉండాలని, వైద్య వృత్తికి కలంకం తెచ్చే ఎలాంటి అంశాలను ఉపే క్షించేది లేదన్నారు. వైద్యులందరు ఐక్యతతో వైద్య రంగంలో ఉన్న సమ స్యలను పరిష్కరించుకోవాలన్నారు.

# రైతులను తప్పుదోవ పట్టించేందుకు యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తున్న బిఆర్ఎస్ నాయకులు



**నమస్తే హైదరాబాద్ :** రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు పిఎసిఎస్ డైరెక్టర్ దొంతరబోయిన యాదగిరి ఇంట్లో 26 యూరియా బస్తాలను స్వాధీనం చేసుకున్న మండల వ్యవసాయాధికారి (ఏవో ) వీరభద్రం మరియు ఏఈఓ కావ్య గ్రామంలో ఉన్న రైతులందరికీ యూరియా పంపిణీ చేస్తామని టోకెన్ నెంబర్లు ఇచ్చి, ఉదయం 4 గంటల నుండి క్యూలో ఉన్న ప్రజలను ఏమార్చి ,యూరియాను పక్కదారి పట్టించిన గ్రామ బిఆర్ఎస్ నాయకులు, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వాన్ని బదనాం చేసే పనిగా ఉన్న ఇలాంటి వాళ్లను వారి ఇంటి దగ్గరికి వెళ్లి నిలదీసిన వారిపై చర్యలు తీసుకోవాలన్న గ్రామ కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం నరోత్తం రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వశపాక ఎల్లయ్య, సీనియర్ నాయకులు శీలా ఎల్లారెడ్డి, పారుపల్లి మధుసూదన్ రెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారుతిరుమలయ పల్లి టీపీసీసీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మధుకర్ గౌడ్

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారి శ్రీతన్ ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు...



**నమస్తే హైదరాబాద్ :**వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం పరిధిలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన ఎన్ ఎస్ యు ఐ వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షుడు తీగల రాకేష్ యాదవ్ కుమారుడు తీగల శ్రీతన్ యాదవ్ మొదటి సం. పుట్టిన రోజు వేడుకలో పాల్గొని చిన్నారి చిరంజీవిని ఆశీర్వదించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.. ఎమ్మెల్యే వెంట యువజన కాంగ్రెస్ నాయకులు జట్టి యుగేందర్, రుద్రారపు అనిల్,మంద రాజు,పోలేపల్లి నగేష్, బర్ల సతీష్, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# జనహిత పాదయాత్రవిజయవంతం చేయండి వీసం సురేందర్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్** :ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల నేతృత్వంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో జరిగే జనహిత పాదయాత్ర...తేదీ:-25.08.2025 రోజున సాయంత్రం 04:30 గంటలకు, వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండల, ఇల్లంద మార్కెట్ నుండి వర్ధన్నపేట టౌన్ అంబేద్కర్ సెంటర్ వరకు అనంతరం కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ యొక్క కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని... వీసం సురేందర్ రెడ్డి వరంగల్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోరారు.

# టీడీపీ అధ్యక్షుడి మార్పు ఖాయం

ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంత్రి సంధ్యారాణి ఆధ్వర్యంలో ఆదివారం ఒంగోలు వచ్చిన త్రిసభ్య కమిటీ సభ్యులు లోక్‌సభ పరిధిలోని ఏడు నియోజకవర్గాల ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. మంత్రి స్వామితోపాటు ఎమ్మెల్యేలు దామచర్ల, డాక్టర్ ఉగ్ర, ముత్తుముల, కందుల నారాయణరెడ్డి, నియోజకవర్గాల ఇన్‌చార్జులు లక్ష్మి, ఎరిక్షన్‌బాబుతోపాటు ఆహ్వానించిన కిందిస్థాయి నాయకులు పాల్గొన్నారు. లోక్‌సభ కమిటీకి అధ్యక్షుడి ఎంపికతోపాటు 18 అనుబంధ సంఘాల అధ్యక్షుల నియామకంపై సమావేశానికి హాజరైన వారి నుంచి అభిప్రాయం సేకరించారు.

# స్థానిక సమస్యలపై బీజేపీ పోరుబాట..

## పాలకుర్తి కన్వీనర్ పూసల శ్రీమన్





**నమస్తే హైదరాబాద్ :** స్థానిక సమస్యలను లేవనెత్తుతూ బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈనెల 25,26తేదీల్లో పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా పోరుబాట కు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఈ ఆందోళన -నిరసన కార్యక్రమాలు విజయవంతం చేయడం కోసం ఈరోజు తొర్రూరు పట్టణంలో స్థానిక పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ సభాధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ముఖ్య అతిథిగా హాజరై దిశా నిర్దేశం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గ్రామాల్లో,పట్టణాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి ఏకరువు పెడుతూ వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతూ ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు పరిష్కారం కోసం బీజేపీ పోరాటం చేస్తున్నదని,దీనిలో భాగంగా ఈనెల 25 న నియోజకవర్గంలోని కొడకండ్ల , దేవరుప్పుల మండలాల్లో, ఈనెల 26న తొర్రూరు, పాలకుర్తి,పెదవంగర,రాయపర్తి మండలాల్లో నిరసన ప్రదర్శనలు చేసి సమస్యలు తహశీల్దార్ లకు వినతిపత్రం అందజేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుంది అని,ఆయా మండలాల్లో ఈనెల కార్యక్రమాలకు మండలాల వారిగా, తొర్రూరు :లేగా రాం మోహన్ రెడ్డి,కొడకండ్ల :రంగు రాములు,రాయపర్తి : పల్లె కుమార్, పాలకుర్తి :భాగాల నవీన్ రెడ్డి, దేవరుప్పుల :దొంగరి మహేంధర్,పెదవంగర :చింతా సృజన్ లను ఇంచార్జీ లు గా పాల్గొంటారని తెలిపారు.బీజేపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్,మండల పదాదికారులు నడిగడ్డ సందీప్,పప్పుశెట్టి సంతోష్,గట్ల భరత్,నూకల నవీన్,గంధం రాజు,నర్కుటి ఛలపతి రాజ్,సిహెచ్.విజయ్ కుమార్, శీలం శ్రీనాథ్,తాటి జగదీష్,కుమ్మరికుంట్ల శ్రీకాంత్, శివ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# జనం కోసమే జనహిత పాదయాత్ర...ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





జనహిత పాదయాత్రను నియోజకవర్గంలో విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన...ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

పెట్టిన పథకాలు నడుస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడం కోసమే జనహిత పాదయాత్ర

జనహిత పాదయాత్ర ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకోనున్న మీనాక్షి నటరాజన్

ఈరోజు వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తేదీ:25-08-2025 రోజున వర్ధన్నపేట నియోజకవర్గంలో జరిగే జనహిత పాదయాత్ర విజయవంతం చేయడం కోసం పార్టీ శ్రేణులను సమాయత్తం పరచడానికి సన్నద్ధం చేయడానికి వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...జనహిత పాదయాత్ర ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లనున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతోపాటు ప్రభుత్వం చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియపరచడం కోసమే జనహిత పాదయాత్ర అని అన్నారు.

వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ జనహిత పాదయాత్రను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు విలేఖర్లతో మాట్లాడుతూ గత పాలకులు

# ఘనంగా భవాని జాతర

వాంకిడి, ఆగస్టు 24 వాంకిడి మండలంలోని సరండి గ్రామసమీపంలోని బోడ గుట్ట వద్ద ఆదివారం భవాని మాత జాతర ఘనంగా నిర్వహించారు. గ్రామ సమీపంలోని బోడ గుట్టపైన గల ఎల్లమ్మను దర్శించుకునేందుకు వాంకిడి మండలం నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ప్రతి సంవత్సరం పొలాల అమవాస్య మరుసటి రోజున ఇక్కడ జాతర కొనసాగుతుంది. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు కిలోమీటరు గుట్టపైన గల ఎల్లమ్మ ఆలయం వద్దకు వెళ్లి మొక్కులు తీర్చుకుంటారు. జాతరకు వచ్చే భక్తులకోసం గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకట్ ఆధర్యంలో సౌకర్యాలు ఏర్పాటు చేశారు. జాతరలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సీఐ సత్యనారాయణ, ఎస్సై మహెందర్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఘనంగా బడగ వేడుకలు

ఆసిఫాబాద్/పెంచికలపేట ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ పట్టణంతో పాటు మండలంలో బడగ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పొలాల అమావాస్య మరుసటి రోజు గ్రామాల్లో బడుగ పర్వదినాన్ని జరుపుకోవడం అనవాయితీగా వస్తోంది. ఆదివాసీ గ్రామాల్లో గిరిజన సంప్రదాయ రితీలో బడుగ వేడుకలను నిర్వహించి ప్రత్యేక పూజలను చేపట్టారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.



పెంచికలపేట మండలంలో బడుగ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. పొలాల అమవాస్య మరుసటి రోజు గ్రామాల్లో జరుపుకోవటం అనవాయితీగా వస్తోంది. ఆదివాసీ గ్రామాల్లో యువకులు మరుగోళ్లపై వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రావణ మాసం ప్రారంభంలో వెదరుబొంగులతో తయారు చేసిన మరుగోళ్లపై నడువడం అనవాయితీగా వస్తోంది. బడుగ రోజు మరుగోళ్లను గ్రామ పొలిమేరల్లోని తుమ్మచెట్టు వద్దకు తీసుకెళ్లి నైవేద్యాలు సమర్పించి అక్కడే వదిలేస్తారు.

# స్వాతికి నిత్యం నరకమే.. వీడు మనిషి రూపంలో ఉన్న రాక్షసుడు..

ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. పెద్దలను ఎదిరించి కులాంతర వివాహం చేసుకున్నాడు. అలాంటివాడు భార్యను ఎలా చూసుకుంటాడు. కంటికి రెప్పలా చూసుకోవాలి కదా? గుండెల్లో పెట్టుకుని కాపాడుకోవాలి కదా? కానీ అలా జరగలేదు. భార్య స్వాతి పాలిట రాక్షసుడిగా మారాడు మహేందర్ రెడ్డి. కడుపుతో ఉన్నా పుట్టింటింకి పంపించండి అని అడిగిన పాపానికి భార్యను పైలోకానికి పంపేశాడు. నిండు గర్భిణిని అతి కిరాతకంగా చంపి, బాడీని ముక్కలు ముక్కలు చేసి మూసీలో పడేశాడు. వీడు మనిషి రూపంలో ఉ న్న రాక్షసుడు!

వాళ్లిద్దరూ బోడుప్పల్‌లో ఉంటారు. పెళ్లయి ఏడాదిన్నర కాలేదు. అయినా స్వాతి, మహేందర్‌ల మధ్య నిత్యం ఘర్షణ జరిగేది. స్వాతికి ఇల్లు నిత్య నరకంలా మారింది. గతంలో గర్భంతో ఉన్నప్పుడు స్వాతికి అబార్షన్ చేయించాడు. పుట్టింటివాళ్లతో ఆమెను మాట్లాడించేవాడు కాదు. ఆమె మళ్లీ గర్భవతి అయింది. పుట్టింటికి వెళతా అని 22వ తేదీ రాత్రి మహేందర్‌ని అడిగింది. అతడు పంపించనన్నాడు. ఇద్దరి మధ్య పెద్ద గొడవ జరిగింది. అంతే అతగాడిలో రాక్షసుడు నిద్ర లేచాడు. 23న ఉదయం ఇంటి నుంచి వెళ్లాడు. సాయంత్రం వచ్చి అత్యంత ఘోరానికి పాల్పడ్డాడు.

పక్కా ప్లాన్‌తో మర్డర్ చేశాడు మహేందర్. భార్యను చంపేశాక ఆమె బాడీని మాయం చేసేందుకు అత్యంత క్రూరంగా వ్యవహరించాడు మహేందర్. మొండెం మినహా కాళు చేతులు తల ముక్కలుగా నరికి మూట కట్టి ప్రతాప్‌సింగారం దగ్గర మూసీలో పడేశాడు నిందితుడు.

ఇలా భార్య మృత దేహాన్ని మాయం చేసేశాడు. అయితే నట్టింట్లో స్వాతి మొండెం అలాగే ఉంది. భార్య గురించి ఎవ్వరూ ఎంక్వైరీ చేయకూడదని మరో దుర్మార్గపు స్కెచ్ వేశాడు. భార్య మిస్సయిందని బంధువులకు కట్టుకథలు చెప్పాడు. అత్తగారికి అంతా బాగానే ఉందంటూ, భార్య ఫోన్ నుంచి మెసేజ్ పెట్టాడు. అయితే పోలీసుల దర్యాప్తులో అసలు విషయం కక్కేశాడు.

ఇది అత్యంత దారుణమైన హత్య కావడంతో పోలీసులు కఠినమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తును స్పీడప్ చేశారు. రూమ్‌లో ఉన్న మొండెం స్వాతిదేనని నిర్ధారించేందుకు %ణచీూ% టెస్ట్‌కి పంపించారు. మూసీలో పడేసిన శరీర భాగాల కోసం గాలింపు చేపట్టారు.

స్వాతిని వదిలించుకునేందుకు మర్డర్ ప్లాన్స్..

పుట్టింటికి పంపించండి అని అడిగితేనే భార్యను చంపేస్తారా? ఇంత చిన్న విషయానికే ఇంత ఘోరానికి పాల్పడతారా? అంటే దీనికి పెళ్లయినప్పటి నుంచి జరుగుతున్న గొడవలే కారణమా? గొడవలు, కౌన్సెలింగ్‌లు ఎక్కువైపోయి వ్యవహారం ఇక్కడిదాకా వచ్చిందా? ఇంటర్ కేస్ట్ మేరేజ్ కుటుంబాలను కలపలేకపోయిందా? మనుషులు కలిశారు కానీ మనసులు కలవలేదా? మహేందర్, స్వాతి విషయంలో ఇదే నిజం అయిందా? అవుననే అంటున్నారు పోలీసులు.


స్వాతిని వదిలించుకునేందుకు చాలాసార్లు చంపేందుకు మహేందర్ ప్రయత్నించినట్లు ఆమె తండ్రి రాములు చెప్పారు. తమ బిడ్డను అనేక సార్లు టార్చర్ చేశాడని రాములు ఆరోపించారు. స్వాతిని మహేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులు కూడా హింసించారని ఆమె తండ్రి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సినిమా



## అల్లు అర్జున్ రిజెక్ట్ చేసిన సినిమా.. కట్ చేస్తే ఎన్టీఆర్ బ్లాక్ బస్టర్.

టాలీవుడ్ లోనే కాదు.. ఏ సినిమా ఇండస్ట్రీలోనైనా కథలు, సినిమాలు చేతులు మారడమన్నది కామన్. ఒక హీరో చేయాల్సి సినిమా వివిధ కారణాలతో వేరే హీరో దగ్గరకు వెళ్లడం ఇక్కడ పరిపాటిగా జరుగుతూ ఉంటోంది. అలా చేతులు మారిన సినిమాలు ఒక్కోసారి బ్లాక బస్టర్ హిట్ అవ్వొచ్చు.. మరోసారి బాక్సాఫీస్ వద్ద బోల్తా పడవచ్చు. పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న టాలీవుడ్ స్టార్ హీరోలు అల్లు అర్జున్, ఎన్టీఆర్ ల విషయంలో కూడా ఒకసారి ఇది జరిగింది. పుష్ప సినిమాతో అల్లు అర్జున్ రేంజ్ బాగా పెరిగిపోయింది. పాన్ ఇండియా స్థాయిలో ఫేమస్ అయిపోయాడు. అయితే ఈ సినిమా రిలీజైన వెంటనే ఓ స్టార్ డైరెక్టర్ తో తర్వాతి ప్రాజెక్టును అనౌన్స్ చేశాడు బన్నీ. అల్లు అర్జున్ 21వ సినిమాగా అధికారిక ప్రకటన కూడా వచ్చింది. సినిమాకు సంబంధించిన పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. కథ, స్క్రీన్ ప్లే కూడా సిద్దమైంది. అయితే ఏమైందో తెలియదు కానీ ఈ ప్రాజెక్టు ఆగిపోయింది. కట్ చేస్తే.. అదే స్టార్ డైరెక్టర్ జూనియర్ ఎన్టీఆర్ హీరోగా ఓ మూవీని ప్రకటించాడు. అల్లు అర్జున్ సినిమాకు అనుకున్న నిర్మాతలనే తారక్ మూవీకి కూడా సెట్ చేశాడు. కట్ చేస్తే.. ఈ సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఆర్ఆర్ఆర్ తర్వాత ఎన్టీఆర్ కు మరో పాన్ ఇండియా హిట్ ఖాతాలో పడింది. ఈ సినిమా ఏకంగా 500 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. ఈ పాటికే అర్థమై ఉంటుంది ఆ సినిమా ఏదో.. యస్.. ఆ మూవీ మరేదో కాదు దేవర.మిర్చి, శ్రీమంతుడు, జనతా గ్యారేజ్, భరత్ అనేనేను లాంటి బ్లాక్ బస్టర్లు తెరకెక్కించిన కొరటాల శివ ఆచార్య సినిమాతో మొదటి ఫ్లాప్ అందుకున్నాడు. దీని తర్వాత దేవరతో మళ్లీ బౌన్స్ బ్యాక్ అయ్యాడు. అయితే ఈ మధ్యలోనే అల్లు అర్జున్ తో ఓ మూవీని అనౌన్స్ చేశాడు కొరటాల శివ. పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు.. కానీ ఎందుకో గానీ ఈ సినిమా పట్టాలెక్కలేదు. అయితే ఈ మూవీ కథతోనే కొరటాల శివ దేవర సినిమానుతీశాడని అంటారు. ఇందులో నిజమెంతుందో తెలియదు కానీ.. దేవర సినిమా మాత్రం ఎన్టీఆర్ కెరీర్ లో మైలురాయిగా నిలిచిపోయింది. ఇప్పుడీ మూవీకి సీక్వెల్ కూడా రానుంది.





## కొబ్బరి నీళ్లు - నిమ్మకాయ నీరు.. ఆరోగ్యానికి ఏది మంచిది?

కాలంతో సంబంధం లేకుండా శరీరానికి మేలు చేసే పానీయాల గురించి మాట్లాడుకుంటే.. కొబ్బరి నీరు, నిమ్మకాయ నీరు ముందు వరుసలో ఉంటాయి. ఈ రెండూ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరమైనవి. అయితే ఈ రెండింటిలో ఏది ఎక్కువ ఆరోగ్యకరమైనది అనే ప్రశ్న చాలామందికి వస్తుంది. ఈ స్టోరీలో ఆ విషయాలు తెలుసుకుందాం..

కొబ్బరి నీటి ప్రయోజనాలు

హైడ్రేషన్ %-% ఎలక్ట్రోలైట్స్: కొబ్బరి నీటిలో అధిక నీటి శాతం ఉంటుంది. ఇది శరీరాన్ని వేగంగా రీహైడ్రేట్ చేస్తుంది. అంతేకాకుండా ఇందులో మెగ్నీషియం, పొటాషియం వంటి అవసరమైన ఎలక్ట్రోలైట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది కండరాల నొప్పులను తగ్గిస్తుంది. డీహైడ్రేషన్‌ను నివారిస్తుంది. ఎలక్ట్రోలైట్ అసమతుల్యత ఉన్నవారికి ఇది చాలా మంచిది.

బరువు తగ్గడం: బరువు తగ్గాలనుకునే వారికి కొబ్బరి నీరు ఒక మంచి ఎంపిక. ఇందులో ట్రాన్స్‌ఫ్యాట్, కొలెస్ట్రాల్, తక్కువ కేలరీలు ఉంటాయి. ఇది మంచి శక్తిని అందిస్తుంది. ఆకలిని తగ్గించి..అనవసరమైన ఆహారం తీసుకోవడాన్ని నివారిస్తుంది.

రక్తపోటు నియంత్రణ: కొబ్బరి నీటిలో ఉండే అధిక పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తపోటు సమస్యలు ఉన్నవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

రోగనిరోధక శక్తి: కొబ్బరి నీటిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది మరియు అనేక వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తుంది. ఇది మూత్రపిండాల ఆరోగ్యానికి కూడా మంచిది.

నిమ్మకాయ నీరు యొక్క ప్రయోజనాలు

విటమిన్ సి %-% శక్తి: నిమ్మకాయ నీటిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి ఉపయోగపడుతుంది. ఇది మానసిక అలసటను తగ్గిస్తుంది, శరీరానికి కొత్త శక్తిని ఇస్తుంది.

జీర్ణక్రియ %-% బరువు తగ్గడం: నిమ్మకాయ నీరు జీర్ణక్రియను మెరుగుపరచడంలో, కడుపు ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. కొబ్బరి నీటి మాదిరిగానే ఇది కూడా జీర్ణక్రియను వేగవంతం చేసి, కేలరీలను బర్న్ చేయడంలో సహాయపడుతుంది. ఆకలిని నియంత్రించి బరువు తగ్గడానికి తోడ్పడుతుంది.

మనం ఏది ఎంచుకోవాలి?

కొబ్బరి నీరు, నిమ్మకాయ నీరు రెండూ జీర్ణక్రియను మెరుగుపరచడం, బరువు తగ్గడంలో సహాయపడటం వంటి వాటిలో సారూప్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. అయితే మీకు అధిక ఎలక్ట్రోలైట్లు అవసరం అయితే కొబ్బరి నీరు మంచి ఎంపిక. మీకు విటమిన్ సి, రోగనిరోధక శక్తి పెంచుకోవాలనుకుంటే నిమ్మకాయ నీరు సరైనది. కాబట్టి మీ శరీరానికి ఏది అవసరమో దాని ఆధారంగా ఈ రెండు ఆరోగ్యకరమైన పానీయాలలో ఒకదాన్ని ఎంచుకోవచ్చు.



## ఆసియా కప్ వచ్చినా వీళ్లకి రిలాక్స్ ఉండదు..

ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. భారత జట్టు తమ మొదటి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడనుంది. అయితే, అంతకు ముందు భారత ఆటగాళ్లు దులీప్ ట్రోఫీలో తమ సత్తా చాటనున్నారు. ఈ ట్రోఫీ ఆగస్టు 28న మొదలై సెప్టెంబర్ 15 వరకు జరుగుతుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం ఆరు జట్లు పాల్గొంటాయి. ఇది నాకౌట్ ఫార్మాట్‌లో జరుగుతుంది. ఆసియా కప్ జట్టులోని కొంతమంది ప్లేయర్స్ కూడా ఈ టోర్నమెంట్‌లో ఆడుతున్నారు.

దులీప్ ట్రోఫీలో ఎవరు ఆడనున్నారు?

ఈ టోర్నమెంట్‌లో మొత్తం ఆరు జట్లు ఉన్నాయి: నార్త్ జోన్, ఈస్ట్ జోన్, సెంట్రల్ జోన్, నార్త్ ఈస్ట్ జోన్, సౌత్ జోన్, వెస్ట్ జోన్. ఆసియా కప్ జట్టులోని కొంతమంది భారత ఆటగాళ్లు ఈ టోర్నమెంట్‌లో ఆడుతున్నారు. కులదీప్ యాదవ్ సెంట్రల్ జోన్ టీమ్‌లో ఆడనున్నాడు. ఫాస్ట్ బౌలర్లు అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా నార్త్ జోన్ తరపున ఆడతారు. తిలక్ వర్మ సౌత్ జోన్ టీమ్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు.

అలాగే, యశస్వి జైస్వాల్, రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్ వంటి ఆటగాళ్లు కూడా దులీప్ ట్రోఫీలో కనిపిస్తారు. వీరందరూ ఆసియా కప్ జట్టులో స్టాండ్‌బై ఆటగాళ్లుగా ఉన్నారు. జైస్వాల్ వెస్ట్ జోన్ టీమ్‌లో, రియాన్ పరాగ్ ఈస్ట్ జోన్‌కు, ధ్రువ్ జురెల్ సెంట్రల్ జోన్‌కు కెప్టెన్‌గా ఆడనున్నారు.

దులీప్ ట్రోఫీ ఆగస్టు 28న ప్రారంభమవుతుంది. మొదటి క్వార్టర్ ఫైనల్ నార్త్ జోన్, ఈస్ట్ జోన్ మధ్య జరుగుతుంది. రెండో క్వార్టర్ ఫైనల్ సెంట్రల్ జోన్, నార్త్ ఈస్ట్ జోన్ మధ్య జరుగుతుంది. గత ఎడిషన్‌లో ఫైనలిస్టులుగా ఉన్న సౌత్ జోన్, ఈస్ట్ జోన్ ఇప్పటికే సెమీ-ఫైనల్స్‌కు చేరుకున్నాయి.

ఈ స్టార్ ఆటగాళ్లు కూడా

సెమీఫైనల్స్ సెప్టెంబర్ 4 నుండి 7 వరకు జరుగుతాయి. ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 11న జరుగుతుంది. దులీప్ ట్రోఫీలోని అన్ని మ్యాచ్‌లు బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్‌లో జరుగుతాయి. దులీప్ ట్రోఫీలో ఇషాన్ కిషన్, శార్దూల్ ఠాకూర్, శ్రేయస్ అయ్యర్, రుతురాజ్ గైక్వాడ్, సర్ఫరాజ్ ఖాన్, రజత్ పాటిదార్, దీపక్ చాహర్, మహ్మద్ షమీ, ఆకాష్‌దీప్ వంటి స్టార్ ప్లేయర్స్ కూడా ఆడుతున్నారు.





## మీమేమైనా బిచ్చగాళ్లమా..

ఆసియా కప్ 2025 సెప్టెంబర్ 9 నుండి ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్‌లో సెప్టెంబర్ 14న జరిగే భారత్-పాకిస్థాన్ మ్యాచ్ కోసం క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇటీవల భారత ప్రభుత్వం మల్టీనేషనల్ టోర్నమెంట్లలో పాకిస్థాన్‌తో ఆడటానికి అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (%ూజదీ%) అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి.

భారత్‌తో క్రికెట్ సంబంధాల గురించి పీసీబీ అధ్యక్షుడు మొహ్సిన్ నక్వీ చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టిస్తున్నాయి. ఇకపై భారత్‌తో ఆడేందుకు పాకిస్తాన్ అడుక్కోబోదని, భవిష్యత్తులో ఇరు దేశాల మధ్య జరిగే చర్చలు సమాన స్థాయిలో ఉంటాయని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలు ఆసియా కప్ 2025కు ముందు రావడం గమనార్హం.

లాహెూర్‌లో జరిగిన ఒక ప్రెస్ కాన్ఫరెన్స్‌లో నక్వీ మాట్లాడుతూ.. “భారత్‌తో చర్చలు జరిగేటప్పుడు అవి సమాన స్థాయిలో ఉండాలని మేము చాలా స్పష్టంగా చెబుతున్నాం. ఇకపై చర్చల కోసం మేము ఎవరినీ అడగం. ఆ రోజులు గడిచిపోయాయి. ఏది జరిగినా అది సమానత్వ ప్రాతిపదికన జరుగుతుంది” అని అన్నారు. నక్వీ వ్యాఖ్యలను చాలా మంది ఈ అహంకారం పనికి రాదని అంటున్నారు.

చాలా ఏళ్లుగా భారత జట్టు పాకిస్తాన్‌కు పర్యటనకు వెళ్లలేదు. ముఖ్యంగా ఛాంపియన్స్ ట్రోఫీ 2025ను పాకిస్తాన్‌లో ఆడటానికి భారత్ నిరాకరించింది. ఈ నేపథ్యంలో నక్వీ ఐసీసీ, బీసీసీఐలతో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం, భారత్, పాకిస్తాన్ జట్లు ఒకరికొకరు తటస్థ వేదికలపై ఆడాలని ఈ ఏడాది మొదట్లో నిర్ణయించుకున్నాయి. రాబోయే మహిళల ప్రపంచ కప్‌లో కూడా ఇదే పద్ధతిని అనుసరించనున్నారు. ఈ టోర్నమెంట్‌లో పాకిస్తాన్ జట్టు భారత్‌కు బదులుగా శ్రీలంకలో తమ మ్యాచ్‌లు ఆడుతుంది.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..